


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 284, పేజీలు - 08

శుక్రవారం, జనవరి 26, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## కాళేశ్వరంలో మెగా మోసం.. ఎండగట్టిన కాగ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గోదావరి నదిపై గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారికి నిజంగా ఏటీఎంలా మారిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. గతేడాది కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నిర్వహించిన ఆడిట్‌లో ఆసక్తికరమైన అంశాలను ప్రస్తావించింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ మార్గదర్శకాల ప్రకారం సాధారణ ప్రాంతాల్లో బెనిఫిట్ కాస్ట్ రేషియో 1.5 ఉంటేనే సాగునీటి ప్రాజెక్టు నిర్మించాలి. అప్పుడే లాభదాయకంగా, ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయికి, రుపాయిన్నర ప్రయోజనం కూడా ఉండాలి. కానీ, కేసీఆర్ సర్కార్ 2017లో రీ-ఇంజనీరింగ్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు రూపొందించి కేంద్ర జల సంఘానికి సమర్పించింది. 2018, జూన్‌లో ఆమోదించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో బెనిఫిట్ కాస్ట్ రేషియో 1.51 ఉంటుందని చూపినట్లు తెలిపింది. కానీ, 2022లో కాగ్ ఆడిట్ విశ్లేషణ వార్షిక వ్యయాలను తక్కువగా అంచనా వేయడంతో ప్రాజెక్టు నుంచి ఆశించిన వార్షిక ప్రయోజనాల విలువను ఎక్కువగా చూపించారు. దీంతో బెనిఫిట్ కాస్ట్ రేషియోనూ పెంచి చూపించినట్లు కాగ్ గుర్తించింది. మూలధనం, ఆపరేషన్, నిర్వహణ వ్యయాలు, విద్యుత్ వినియోగ వ్యయాలు, సివిల్ పనులు, పంపులు/మోటార్లు, పైపులైన్లపై తరుగుదలతోసహా వార్షిక వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటే కాళేశ్వరం బీఆర్‌సీ 0.52 మాత్రమే ఉందని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

### ప్రాణహిత చేవెళ్లతోనే ప్రయోజనం..

2007లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,500 కోట్ల అంచనా వ్యయంతో ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి (పీసీఎస్ఎస్) పేరుతో 1.64 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. కానీ కేసీఆర్ సర్కార్ కాళేశ్వరం పేరుతో రీడిజైన్ చేసి 18.25 మిలియన్ ఎకరాల కొత్త కమాండ్ ఏరియాను సృష్టించడంతోపాటు మరో 6లో

## ఇండియా కూటమికి బీటలు

### - మమత, ఆప్ ఒంటరి పోరుకు సిద్ధం




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రాంతీయ పార్టీలతో జట్టు కట్టి ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బలమైన ప్రధాని నరేంద్ర మోడీని అంతే బలంగా ఢీ కొట్టేందుకు ప్రాంతీయ పార్టీల దన్నుతో ముందుకు సాగి విజయం దక్కించుకుని కేంద్రంలో పాగా వేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తమతో కలిసి వచ్చే పార్టీలను కూడగట్టుకుని ముందుకు సాగేందుకు రెడీ అయింది. అయితే కాంగ్రెస్ పార్టీ వ్యూహం బాగానే ఉన్నా ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలు చిన్న చిన్న పొరపాట్లు కూటమిలో పెద్ద చిచ్చునే రాజేస్తున్నాయి.

**కన్వీనర్ విషయం నుంచి**

కొన్నాళ్ల కిందట ఇండియా కూటమి కన్వీనర్ విషయంలో కూటమి పార్టీ జేడీయూ నేత, బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ విభేదించారు. తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అతి కష్టం మీద ఆయనను బుజ్జగించాల్సి వచ్చింది. మొత్తానికి ఇండియా కన్వీనర్‌గా ప్రస్తుత ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకే పగ్గాలు అప్పగించారు. ఇక, ఇప్పుడు ఫైర్ బ్రాండ్ నాయకురాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆమె ఇండియా కూటమిపై నిప్పులు చెరిగారు.

**తాజాగా..**

రాహుల్ పాదయాత్ర నిర్వహిస్తున్నాడట. మా రాష్ట్రానికి పక్కనే ఉన్న మణిపూర్‌లో ప్రారంభించాడట. కానీ, మాకు మాట మాత్రమైనా చెప్పులేదు. 6లో

## మండలిలోకి తెలంగాణ ఉద్యమ రాముడు

8లో

## ధరణి దారుణాలకు పరిష్కారం ఎప్పుడు.?

8లో

### వైఎస్ కుటుంబాన్ని చీల్చింది

## జగనన్నే

### - దీనికి మా అమ్మ విజయమ్మ సాక్ష్యం

- సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్
- అండగా నిలిచిన ఎవరినీ జగన్ పట్టించుకోలేదు
- ఇలా టార్గెట్ చేస్తారని తెలిసినా కాంగ్రెస్‌లో చేరా



8లో

## ఫిబ్రవరి మొదటి వారంలో మరో 2 గ్యారెంటీలు

### - వారికి సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే 2 గ్యారెంటీలను అమలు చేశామని.. ఫిబ్రవరి మొదటి వారంలో మరో 2 గ్యారెంటీలు అమలు చేయబోతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ బూత్ లెవల్ లీడర్స్ సమావేశంలో గురువారం ఆయన కీలక ప్రకటన చేశారు. అలాగే, ఫిబ్రవరి నెలాఖరు వరకూ రైతు భరోసా నగదు అందిస్తామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారు.

**తెలంగాణ పునఃనిర్మించే మేస్త్రీని**

కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు పడ్డ శ్రమ మరిచిపోలేనిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లు



చెప్పారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పామని.. రెండ్రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 50 రోజులైనా కాకముందే హామీల అమలు ఎక్కడా అని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన హామీలను అమలు చేశారా.? అని ప్రశ్నించారు. పదేళ్లలో కేసీఆర్ 6లో

### మోదీ-షాలవి ప్రభుత్వాల్ని

## కూల్చే కుటిల రాజకీయాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ బెదిరింపులకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎవరూ భయపడబోరని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. మోదీ - అమిత్ షాలు ప్రభుత్వాల్ని కూల్చి వేసే కుటిల ప్రయత్నాలు చేయబోతున్నారని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే లోక్ సభ ఎన్నికల కోసం కూడా పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని ఖర్గే పిలుపు ఇచ్చారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకూ అందరూ కష్టపడి పని చేయాలని పిలుపు ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటేనే గెలుపు సాధ్యం అవుతుందని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జున ఖర్గే ఎల్బీ స్టేడియంలో బూత్ లెవెల్ కమిటీలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీపైన కూడా విమర్శలు చేశారు. ప్రతి వార్తా పత్రికలో 'మోదీ గ్యారెంటీ' ప్రకటనలు వేశారని గతంలో బీజేపీ, మోదీ ఇచ్చిన హామీలు 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం. నల్లధనాన్ని వెనక్కి తెస్తాం. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తాం అన్నారని ఖర్గే అన్నారు. కానీ, ఇంత వరకూ ఏ ఒక్కటి కూడా ప్రధాని నెరవేర్చలేదని ఆగ్రహించారు. మోదీ హామీలపై వచ్చే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నిస్తానని అన్నారు. తాము తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు హామీలు అమల్లోకి తెచ్చామని అన్నారు. మిగిలిన హామీలు కూడా అతి త్వరలోనే అమల్లోకి తెస్తామని చెప్పారు.

సమస్యలు ఎదురైనప్పుడు మోదీ ఏదో ఒక ఇష్యూతో డైవర్ట్ చేస్తుంటారని సమస్యల నుంచి దృష్టి మళ్లించడంలో మోదీ దిట్ట అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. ఈడీ, ఐటీ, సీబీఐలను 6లో

## ఆ విషయంలో బట్టలిప్పి నిలబెడతాం

### - రేవంత్ రెడ్డిపై ఘాటుగా కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అధికారంలోకి వచ్చిన 45 రోజులైనా రేవంత్ రెడ్డి సాధించింది ఏమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుంచి సాగుతుందన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా ప్రారంభించినట్టు సీఎం రేవంత్ రెడ్డి అబద్ధం చెప్పారని కేటీఆర్ ఆరోపించారు. ఇలా అబద్ధాలు చెప్పినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ 420 హామీలని కేటీఆర్ మండిపడ్డారు. గుంపు మేస్త్రి పాలనలో ప్రజలు పథకాల కోసం క్యూ కడుతున్నారని, ఆర్టీసి బస్సులలో మహిళలు సిగపట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. హామీలు ఇచ్చే ముందు ఆలోచించకపోతే ఇలాంటి పరిణామాలే ఎదురవుతాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే బట్టలు విప్పి నిలబెడతామని కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణ ప్రజలు ఇంకా కెసిఆర్ పై విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు. 6లో



### పద్మ అవార్డులు

## ప్రకటించిన కేంద్రం

### - చిరంజీవి, వెంకయ్యకు పద్మ విభూషణ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2024 ఏడాదికి గానూ పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి, మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు వరిచింది. ప్రసిద్ధ నటుడు, మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు దక్కింది. సినీ, సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ దేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌ను కేంద్రం ప్రకటించింది. 2007లో ఆయనకు 6లో

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం

### - ప్రభుత్వ నిర్ణయానికి గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి పేరును ప్రభుత్వం ప్రతిపాదించగా.. గవర్నర్ ఓకే చెప్పారు. దాంతో ఆయన టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. గతంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా ఉన్న బి. జనార్ధన్ రెడ్డి సహా ఇతర సభ్యులు ఇటీవల రాజీనామా చేశారు. గవర్నర్ వారి రాజీనామాలకు ఆమోదముద్ర వేయగా కొత్త చైర్మన్ కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. చైర్మన్, సభ్యుల పదవి కోసం మొత్తం 371 దరఖాస్తులు రాగా అందులో 50 వరకు చైర్మన్ పదవి కోసం వచ్చాయి. చీఫ్ సెక్రటరీ 6లో



### చంద్రబాబు స్క్రిప్ట్‌లో ఏం ఉందో

## చూడకుండా బట్టీ పట్టారు

### - షర్మిల వ్యాఖ్యలపై సజ్జల కౌంటర్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ పై ఏపీసీసీ చీఫ్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కౌంటర్ ఇచ్చారు. 'ఆమెకు పదవులు ఇవ్వకపోవడమే చేసిన అన్యాయమా.?' అంటూ ప్రశ్నించారు. షర్మిల మాట్లాడిన ప్రతి మాటకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆమె పొంతన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'షర్మిలకు ఏం అన్యాయం 6లో



శ్రీశైల క్షేత్రంలో అన్నప్రసాద

# వితరణకు రూ. లక్ష విరాళం

**- దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



**శ్రీశైలం(ప్రశ్న న్యూస్ )** శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు హైదరాబాద్ వాస్తవ్యులు డి. ప్రవీణ్ కుమార్ 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు బి. శ్రీనివాసులు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

# శ్రీశైలం దేవస్థానంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు

**- పుష్య శుద్ధ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపించబడుతోంది.**



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** ఈ లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది.కాగా మొత్తం 86 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చననుజరిపించుకుంటున్నారు.ఇందులో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, చత్తీష్ ఘర్ తదితర ప్రాంతాల నుంచి కూడా ఈ పూజలను నిర్వహించుకుంటున్నారు.లక్షకుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం పఠించబడుతుంది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజను నిర్వహించడం జరుగుతుంది. అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడుతుంది.కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కొంటున్నారు.ఈ లక్షకుంకుమార్చన జరిపించుకోవడం వలన కష్టాలు తొలగిపోతాయని, సర్వశుభాలు కలుగు తాయని, అభీష్టాలు సిద్ధిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని, సంతాన సౌఖ్యం కలుగుతుందని, పూర్వజన్మదోషాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకు వీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవలను నిర్వహిస్తోంది.ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/- లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. www.srisailadevasthanam.org w aptemples.ap.gov.in ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్రం ఫోన్ నంబర్లు 8333901351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.

# శ్రీశైలం దేవస్థానంలో దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. ఆలోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగాకూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి,కొంతదూరం ఆఅరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# శ్రీశైలం దేవస్థానంలో పల్లకీ ఉత్సవం

**- పుష్య శుద్ధ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది.**



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# మల్లన్న సన్నిధిలో ఊయల సేవ



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** పుష్యశుద్ధ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలనక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహిస్తారు.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# శ్రీశైలం దేవస్థానంలో ఉచిత సామూహిక సేవలు

**- ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం పౌర్ణమిని పురస్కరించుకుని ఉచిత సామూహిక సేవలలో భాగంగా సామూహిక రుద్రహోమం నిర్వహించింది.**






**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** తెల్లరేషన్కార్డు కలిగిన వారి సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఉచిత సామూహికసేవలలో భాగంగా చంద్రవతి కల్యాణ మండపంలో ఈ సామూహిక రుద్రహోమాన్ని నిర్వహించడం.కాగా ఈ ఉచిత సేవకై ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులచేత ఈ రోజు ఉదయం సామూహిక రుద్రహోమం జరిపించబడింది.కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అర్చకస్వాములు,వేదపండితులు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.కాగా ఈ రుద్రహోమంలో ముందుగా భక్తులందరి గోత్రనామాలతో సంకల్పం జరిపించబడింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. అనంతరం రుద్రహోమం జరిపించబడింది.ఈ రుద్రహోమంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది. స్వామివారి దర్శనానంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.సేవాకర్తలకు 2 లడ్డు ప్రసాదాలు, కైలాసకంకణాలు అందజేయబడ్డాయి.దర్శనానంతరం భక్తులందరికీ దేవస్థానం అన్నపూర్ణభవనం నందు భోజన సదుపాయం కూడా కల్పించబడింది.కాగా జరిగిన సామూహిక రుద్రహోమంలో స్థానికులే కాకుండా గుంటూరు, తెనాలి, తాడిపత్రి, కర్నూలు, అనంతపురం, ప్రకాశం, కడప, హైద్రాబాద్, మెదక్ తదితర ప్రాంతాలకు చెందిన వారు కూడా పాల్గొన్నారు.

# నవోదయ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

**- రూ. 2 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో 20 సీసీ కెమెరాల ఏర్పాటు**

**- ముఖ్యఅతిథిగా పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆద్వర్యంలో రూ. 2 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నవోదయ కాలనీ వాసులు నా విజ్ఞప్తి మేరకు కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషం కలిగింది అన్నారు. కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని ,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేసుల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణకు ఎంతో తోడ్పడతాయి అని ,ప్రతి కాలనీ వాసులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు,సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్,శర్మ, సంతోష్ రావు ,కాశినాథ్ యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు నవోదయ కాలనీ ప్రెసిడెంట్ బివి రమణ, వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రటరీ సిద్ధార్థ, గణేష్, లక్ష్మణ్, శివశంకర్, మదన్, శ్రీనివాస్, భార్గవ్, కిషోర్ రెడ్డి, శ్రీకాంత్, పల్లాల్ రాజు, సంతోష్ బిరాదర్, స్వాతి, కళ్యాణి, శ్రీలత, కావ్య, కవిత, వనిత, శివ పార్వతి. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రీఫండ్

**- సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సైబరాబాద్ పరిధిలో సైబర్ క్రైమ్ బాధితులకు రిఫండ్ చేయనున్నట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ప్రకటన విడుదల చేసారు.కేసుల దర్యాప్తు, గుర్తింపు దర్యాప్తు అధికారుల ప్రాథమిక బాధ్యత అయితే, సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులు కోల్పోయిన మొత్తాన్ని రికవరీ చేయడం ప్రధాన సవాలని ఆమె అన్నారు.ఆన్లైన్ ఆర్థిక మోసాలను నివేదించడానికి 1930 జాతీయ హెల్ప్లైన్ నంబర్, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ చొరవతో, బాధితుడు వెంటనే ఫిర్యాదు చేస్తే కోల్పోయిన మొత్తాన్ని నిలిపివేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.నిలిపివేసిన మొత్తాన్ని బాధితులను ఆదుకోవడం మొదటి అడుగుగా బాధితులకు తిరిగి చెల్లించాలన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 39 కేసులల్లో రీఫండ్ చేశారరని తెలిపారు. ఒక కోటి నలభై తొమ్మిది లక్షలకు పైగా (1,49,41,670 ) మొత్తాన్ని బాధితుల ఖాతాల్లో జమ చేయాలని రంగారెడ్డి జిల్లా 9వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారన్నారు.సైబర్ మోసాలను నిరోధించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఒకవేళ మోసం జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే 1930కు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఆన్లైన్ పోర్టల్ https://cybercrime.gov.in లో కంప్లైంట్ ఇవ్వొచ్చు అని,దీంతో అధికారులు లావాదేవీలను స్తంభింపజేసి,ఆ నగదు మొత్తాన్ని నిలిపివేయడానికి వీలవుతుందన్నారు.ఎంత త్వరగా రిపోర్ట్ చేస్తే అంత ఎక్కువ మొత్తాన్ని నిలిపివేయవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.సైబర్ క్రైమ్ ద్వారా కోల్పోయిన నగదు రిఫండ్ పొందడానికి ప్రక్రియ బాధితుడు, ఫిర్యాదుదారుడు 457 సీఆర్పీసీ కింద కోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని,ఇది పోలీసుల అభిప్రాయం తీసుకొని, సరైన ప్రక్రియను అనుసరించిన తరువాత నిలిపివేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తుంది.కోర్టు ఆదేశాలు అందిన తర్వాత పోలీసు అధికారి సంబంధిత బ్యాంకులకు సమాచారం అందిస్తారు. తద్వారా అనుమానితుడి ఖాతాల్లో నిలిపివేసిన మొత్తాన్ని బ్యాంకులు బాధితుల ఖాతాలకు బదిలీ చేస్తాయని సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు.

# ప్రపంచ దేశాలకు స్ఫూర్తి మన భారత రాజ్యాంగం





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగం దేశానికి సర్వోత్కృష్ట చట్టం, రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర్య ప్రతిపత్తి లభించింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర్య రాజ్యంగా భారతదేశం అవతరించింది. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల ఏర్పాటు ఆయా వ్యవస్థల అధికారాలను, వాటి మద్య సమన్వయాన్ని రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించింది. నేడు రిపబ్లిక్ డే అనగా గణతంత్ర్య దినోత్సవం ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను ఒక్కసారి నెమరువేసుకుందాం. మన దేశం పుణ్యభూమి-కర్మభూమి, వేదాలకు, వైద్యానికి పుట్టినిల్లు. ఎన్నో సంప్రదాయాలకు, సంస్కృతులకు నిలువెత్తు దర్పణం. అనేక ఆచార వ్యవహారాలు, విభిన్న సంస్కృతులు, కులాలు, మతాలు మన దేశంలో ఉన్నట్లుగా ప్రపంచంలో మరెక్కడా లేవు. అయినా మనమంతా ఐక్యంగా, లౌక్యంగా ఒకే కుటుంబంగా వసుదైక కుటుంబంగా నివసిస్తున్నామంటే దాని యొక్క విశిష్టత మన భారత రాజ్యాంగం. దాదాపు 200 సంవత్సరాలు విదేశీయుల పాలనలో మగ్గిన భారతీయులకు అసలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భారతీయ పౌరులకు కల్పించిన ఒక గొప్ప దివ్య ఔషదమే భారత రాజ్యాంగం. ఇన్ని దశాబ్దాలుగా మన దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందంటే దానికి కారణం గొప్ప ఆశయాలు, మూలాలు కలిగిన మన భారత రాజ్యాంగం వల్లనే అనే విషయం మనందరం ఒప్పుకోక తప్పదు. గొప్పగొప్ప స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, వారి ఆత్మార్పణల కారణంగా బ్రిటీషు వారు ఇంకా భారతదేశంలో మనం రాజ్యపాలన చేయడం అసాధ్యం అనుకున్న తరుణంలో భారతదేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి ప్రత్యేకమైన రాజ్యాంగం ఉండాలని భావించిన మేధావులు, దార్శనికులు 1946 డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్‌ను డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా తొలి న్యాయ శాఖ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను నియమించారు. వారు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు అవిశ్రాంతంగా భారత రాజ్యాంగ రచన చేసి 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌చే ఆమోదింపజేశారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేసి రావి నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర్య సంకల్పాన్ని బ్రిటీషు పాలకులకు గట్టిగా వినిపించారు. ఈ కారణంగానే 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందినా అప్పటి నాయకులు 1950 జనవరి 26న అమలు తేదీని అధికారికంగా ప్రకటించారు. అప్పటి నుండి మనం రిపబ్లిక్ డే(గణతంత్ర్య దినోత్సవం) ప్రతి సంవత్సరం జనవరి 26న జరుపుకుంటున్నాం.

## స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల మద్య వ్యత్యాసం

నేటికీ కొందరికి స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాలకు మద్య గల వ్యత్యాసం తెలియదని, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర్య దినోత్సవంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజును స్వాతంత్ర్య దినోత్సవాలుగా మనం జరుపుకుంటాము. ప్రభుత్వ, ప్రభుత్వేతర, స్వచ్ఛంధ సంస్థలు పౌరులను జాగృతం చేసి చరిత్రను విషదపరిచి భారత పౌరుల్లో దేశం పట్ల భక్తి భావం పెంపొందేవిధంగా పనిచేయవలసిన అవసరం ఉంది. విద్యాసంస్థలు కూడా ప్రత్యేకమైన దృష్టి సారించి విద్యార్థుల్లో దేశం పట్ల గౌరవ మర్యాదలను నేర్పించడం వల్ల రాబోయే తరాల్లో నేరప్రవృత్తి తగ్గి శాంతియుతమైన సమాజం నెలకొల్పేవిధంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది. మతాలు, వర్గాలు, వర్ణాలు, కులాలు, పార్టీలు వేరైనా మనమంతా భరతమాత ముద్దుబిడ్డలం భారతీయులం

జై భారత రాజ్యాంగం... జయహో భారత్..

- రచయిత శ్రీ దాసి నాగరాజు గారు (ఎంపి)
బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు,
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత

# రాజ్యాంగం భారత దేశానికి సర్వోత్కృష్ట చట్టం

భారత గణతంత్ర దినోత్సవం 26 జనవరి 1950న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గుర్తుచేసుకుని జరుపుకునే జాతీయ పండగ. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత మనకు స్వాతంత్ర్యం లభించింది. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్రం చట్టం కింద రాజ్యాంగ అధినేతగా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్ గాను మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. అయితే అప్పట్లో రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. అయితే దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు గాను 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ కమిటీ అధ్యక్షునిగా బాబా సాహెబ్, అంబేద్కర్ కీలక బాధ్యతలు చేపట్టారు. అయితే రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభ అంటే తాత్కాలిక పార్లమెంట్‌కు సమర్పించగా, దాదాపు రెండు సంవత్సరాల పాటు 308 మంది సభ్యులు కీలక చర్చలు నిర్వహించి, ఎన్నో సవరణలు చేసిన తర్వాత భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది. ఈ రాజ్యాంగాన్ని అప్పట్లో ఇంగ్లీష్, హిందీ భాషలలో చేతిరాతతో తయారు చేసి 1950 జనవరి 24న సంతకాలు చేసి రూపుదిద్దారు. అలా రూపుదిద్దుకున్న రాజ్యాంగం జనవరి 26 న అమలులోకి వచ్చింది. అందుకే 1950 జనవరి 26న ప్రత్యేకమైన, చారిత్రాత్మకంగా రోజుగా ప్రాముఖ్యత లభించింది. భారత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన 'భారత జాతీయ కాంగ్రెస్' 1930లో పూర్ణ రాజ్య కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26ను పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరపాలని జాతికి పిలుపునిచ్చింది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశమంతటా వాడవాడలా ప్రజలు జాతీయ పతకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకొంటారు.

### రాజ్యాంగ నిర్మాణానికి ఎంత కాలం పట్టింది..

– భారత రాజ్యాంగ నిర్మాణానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టగా రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది.
– రాజ్యాంగ సభ సమావేశమైన 165 రోజులలో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది.
– రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు రాగ వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.

### రాజ్యాంగం ఎప్పుడు ఆమోదం పొందింది..

భారత రాజ్యాంగం1949 నవంబర్ 26న సభలో ఆమోదం పొందింది. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై 284 మంది సభ్యులు సంతకాలు చేశారు. ఇక చివరగా 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి రాగా ఆ రోజునే రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది. మన రాజ్యాంగం అసలు ప్రతులు రెండు మాత్రమే ఉన్నాయి. హిందీలో ఒకటి, ఇంగ్లీష్ లో మరోఒకటి ఉన్నాయి. ఆ ప్రతులు పాడవకుండా ఉండేందుకు హీలియం వాయువు నింపిన బ్రీఫ్‌కేసులలో పార్లమెంట్ భవనంలో భద్రపరిచారు. వాటి ఫోటో కాపీలు మాత్రమే మనకు అందుబాటులో ఉన్నాయి.

### రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయం

?మన భారత రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 నిమిషాలకు అమలులోకి వచ్చింది. 1930వ సంవత్సరంలో జనవరి 26వ తేదిని స్వాతంత్ర్య దినోత్సవం లేదా పూర్ణ స్వరాజ్ దినోత్సవంగా జరుపుకొనేవారు. అంటే ఆరోజున భారతదేశం పూర్తి స్వేచ్ఛ కోసం పోరాడడానికి నిర్ణయించుకున్న రోజు అన్నట్లు. ఇలా ఎన్నో సమావేశాలు, చర్చలు, పోరాటాల తర్వాత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.



2024 గణతంత్ర దినోత్సవ థీమ్
'వీక్షిత్ భారత్','భారత్ – లోక్‌తంత్ర కి మాతృక'.
ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దేశంగా భారతదేశ పాత్రను నొక్కి చెబుతుంది.

రవికుమార్.సంతోజు
బడంగ్ పేట్

## దళిత బంధు కోసం నిరసన



ములుగు ( ప్రశ్న న్యూస్)జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నేడు నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా దళిత బంధు జిల్లా సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ మాట్లాడుతూ రెండో విడతలో సెలెక్ట్ అయిన లబ్ధిదారులందరూ గాంధీ పార్క వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు జిల్లా వ్యాప్తంగా గ్రౌండింగ్ అయిన 11 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 26 కోట్ల 49 లక్షలు అమౌంట్ ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని అన్నారు.లబ్ధిదారుల అకౌంట్లో వేయకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బంది పడుతున్నారని అన్నారు దళితులు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వెంటనే జమ చేయాలని,నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 12 లక్షల రూపాయలను ఇవ్వడానికి సెలక్షన్ ప్రాసెస్ వెంటనే చేయాలన్నారు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలను చేపడతామన్నారు.

## కంప్యూటర్ బహుకరణ



ఏటూరునాగారం( ప్రశ్న న్యూస్) ఏం.పి.పి.ఎస్ నార్త్ ఏటూర్ నాగారం పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ మరియు ఫ్యాన్లు బహుకరణ ఏటూర్ నాగారం నార్త్ ప్రాథమిక పాఠశాలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాచర్ల శ్రీకాంత్ సన్ ఆఫ్ సత్యనారాయణ మాధవి దంపతులు రాయపర్తి గ్రామం, నడికుడ మండలం, హన్మకొండ జిల్లా వాస్తవ్యులు 45 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్ మరియు మూడు స్టాండ్ ఫ్యాన్స్ బహుకరించారు.గత సంవత్సరం రాయపర్తి, నడి కుడ పాఠశాలలకు సౌండ్ సిస్టం, కంప్యూటర్ బహుకరించామని రాబోయే 10 సంవత్సరాలు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పనలో భాగం పంచుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు
ఈ విధంగా సహాయం చేయడం చాలా గొప్ప విషయమని దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఇతరులు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి. ఏం.ఈ.ఒ అనంతుల సురేందర్. ఏ .ఏం. ఒ బద్దం సుదర్శన్ రెడ్డి. జిల్లా కోఆర్డినేటర్ సాంబయ్య. కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు.మండల నోడల్ ఆఫీసర్ మల్లయ్య. ఉపసర్పంచ్ అరుణ. ఎస్ ఎం సి చైర్మన్ రాజేష్ వైస్ చైర్మన్ హిమబిందు. ఉపాధ్యాయులు అంబరికాని జయమ్మ వాంకుడోత్ రాంబాబు పాల్గొన్నారు.

## రవాణా రంగంలోని కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంలోని సుమారు 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్న ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడం లేదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. గురువారం నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వమే పట్టించుకోవాల్సిన బాధ్యత ఉన్నపటికీ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలి, పిల్లల చదువులు, కార్మికులకు ఎదైనా జరుగుతే భీమ సౌకరం, పెళ్లిలకు సహకారం వంటివి బోర్డులో పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులందరికీ జీవిత భీమా 4500 సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 106 (1)(2) ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.వి యాక్ట్ 2019 చట్టం మూలంగా అనేక మంది కార్మికులు తప్పులేకున్న యాక్సిడెంట్స్ జరిగిన చోట్టనే ఉండాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుచేశారు. కేరళ తరహాలో కార్మికులకు ఆన్ లైన్ అప్ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సగౌడ్, ఆంజనేయులు గౌడ్, కుమార్, వెంకట్ చారి, నరేష్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు





కోయిలకొండ (ప్రశ్న న్యూస్) జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు బి.రాంమోహన్ మాట్లాడుతు విద్యార్థులకు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తు ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కని ఒక మనిషికి ఒక ఓటు, ఒక ఓటు ఒకే విలువ అనే సూత్రాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కిషన్, వెంకట్రాముడు, సత్యనారాయణ, జగదీష్, మల్లీకార్జున్, నాగరాజు, చంద్ర ప్రకాష్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మంగమ్మ, సంతోష్ జీ, తదిదరులు పాల్గోన్నార

## ఉత్తమ డిఎంహెచ్‌ఓగా డాక్టర్ చందు నాయక్.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) గురువారం హైదరాబాద్ లోని బేగంపేట లో జరిగిన 2022-23 సంవత్సరం హెల్త్ రివ్యూ సందర్భంగా మెదక్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్ కు హెల్త్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. మెటర్నల్ హెల్త్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 5 వ ర్యాంకు, చైల్డ్ హెల్త్ మరియు ఇమ్యూనైజేషన్ లో 11వ ర్యాంకు, ఎనిమియా ముక్తా భారత్ లో 26 వ ర్యాంకు, టీబి లో ఫస్ట్ ర్యాంకు,తెలంగాణ డయాగ్నస్టిక్ లో 2వ ర్యాంకు,ఎన్సిడి లో ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు గాను బెస్ట్ డిఎంహెచ్ఓ అవార్డు లభించింది.ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూజిల్లాలోనిప్రజాప్రతినిధులు ,వైద్యాధికారులు, సిబ్బంది సహకారంతో ఈ అవార్డు లభించిందన్నారు.అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. భవిష్యత్ లో మెదక్ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని అయన తెలిపారు. డిఎంహెచ్ఓ చందునాయక్ కు అవార్డు రావడం పట్ల జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ సందర్భంగా అన్నదానం





మంథని( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గురువారం రామడుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హారతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు షిరిడి ని తలపించే విధంగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు. గత నాలుగు దశాబ్దాల క్రితం మంథనిలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నెలకొల్పడం జరిగిందని, గత సంవత్సర కాలంగా పౌర్ణమితిథి రోజున ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మహావాది జలజ తోపాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పనకంటి మురళి, మహావాది సత్యనారాయణ, ఆలయ పూజారులు ఓజ్జల సీతారాం తెలిపారు.

## మంథని నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**– ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది మంథని ఆర్డీఓ హనుమా నాయక్**



**మంథని (ప్రశ్న న్యూస్)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని మంథని ఆర్డీఓ హనుమా నాయక్ పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలో ఆర్డిఓ హనుమ నాయక్ అధ్యక్షతన పలు పాఠశాలల విద్యార్థులచే, కార్యాలయ సిబ్బందిచే ఘనంగా ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదటగా బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్డీవో హనుమా నాయక్ ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి గాంధీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తదుపరి అంబేద్కర్ చౌక్ వద్ద విద్యార్థుల చేత మానవహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. తిరిగి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు హక్కును వినియోగించుకున్నటువంటి సీనియర్ సిటిజన్స్ ను, మొట్టమొదటి సారిగా ఓటరుగా నమోదై, ఓటు వేసిన యువ ఓటర్లను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమా నాయక్ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, గతంలో ఓటు హక్కు వయోపరిమితి 21 సంవత్సరాలు ఉండేదని, తదుపరి కాలంలో 18 సంవత్సరాలకు చేశారని ఆయన వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంథని నియోజకవర్గంలో 82% ఓటింగ్ జరిగిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనైనా 100% ఓటింగ్ జరగాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని, ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణం ఏర్పాటవుతుందని, కావున ప్రతీ పౌరుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మంథని తహసిల్దార్ డి.రాజయ్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తూము రవీందర్, నాయబ్ తహసిల్దార్ ఎలక్షన్ ఠాకూర్ సంతోష్ సింగ్, నాయబ్ తహసిల్దార్ ఎస్.గిరి, మండల గిర్దావర్లు వెంకట రాజు, త్రివేణి, ఆర్డిఒ మరియు తహసిల్దారు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, యాజమాన్యం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బూతు లెవెల్ ఆఫీసర్లు, తదితరులుపాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు: దొడ్డ గీత బాలాజీ



**మంథని (ప్రశ్న న్యూస్ )** ముత్తారం మండలం లక్కారం గ్రామం లో కంప మోహన్ దేవలత కూతురు నూతన వస్త్ర అలంకారంలో కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అలాగే ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మచ్చ పేట సర్పంచ్ మెడగొని సతీష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల కుమార స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు గోడేటి హరీష్, సీనియర్ నాయకులు దశరథం రాంబాబు ,తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్ ,మాదాసి రాజయ్య, దేవరకొండ నాగరాజు, ఐటం రాజు, గాదనే వీణ కుమార్,దూరి శ్రీనివాస్, గాదనివేనా ఓంకార్. మాదాసి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకోండి

**– పి. ఆర్. ఈ ఈ అజయ్ కుమార్**



మేడారం (ప్రశ్న న్యూస్ )జాతర పనులలో నాణ్యత పాటించడం లేదు అని వచ్చిన వార్తలలో వాస్తవం లేదు పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్ మేడారం జాతర సందర్భంగా జరుగుతున్న పనులను అధికారులు నాణ్యత పాటించడం లేదంటూ అంటూ వచ్చిన వార్త ఎలాంటి వాస్తవ లేదని పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరణ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశాల ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారుల పర్యవేక్షణలో మేడారం జాతర పనులను నాణ్యత పాటించాలని చేసిన హెచ్చరిక నేపథ్యంలో సంబంధిత క్వాలిటీ కంట్రోల్ ఎస్ ఈ తరచుగా పర్యవేక్షిస్తూ వారు చేసిన పలు సూచనలను పాటిస్తూ, క్వాలిటీ కంట్రోల్ డిఈ , ఏఈ, టెక్నీషియన్స్ టెస్టింగ్ పరికరాలతో ప్రతి స్టేజిలో నాణ్యతకు సంబంధించిన టెస్టులు చేస్తున్నామని మా శాఖకు సంబంధించిన పనులలో నాణ్యత పాటించడం లేదు అన్న విషయం పూర్తిగా అవాస్తవమని అన్నారు.స్థూపం నుండి ఊరట్టం వరకు గల రోడ్డు నత్తనడక నడుస్తుంది అన్న విషయంలో కూడా వాస్తవం లేదని కన్నెపల్లి గ్రామంలో వడ్ల లోడ్ లారీలు బయటకు వెళ్లే మార్గం లేక రెండు రోజులు పని ఆపారు ఊరట్టం కాల్వపల్లి తాత్కాలిక రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదని మోరం పోయవలసిన పనులు జరుగుతున్నాయని అన్నారు.



## దళిత బంధు కోసం నిరసన

**ములుగు ( ప్రశ్న న్యూస్)** జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నేడు నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా దళిత బంధు జిల్లా సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ మాట్లాడుతూ రెండో విడతలో సెలెక్ట్ అయిన లబ్ధిదారులందరూ గాంధీ పార్క వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు జిల్లా వ్యాప్తంగా గ్రౌండింగ్ అయిన 11 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 26 కోట్ల 49 లక్షలు అమౌంట్ ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని అన్నారు.లబ్ధిదారుల అకౌంట్లో వేయకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బంది పడుతున్నారని అన్నారు దళితులు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వెంటనే జమ చేయాలని,నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 12 లక్షల రూపాయలను ఇవ్వడానికి సెలక్షన్ ప్రాసెస్ వెంటనే చేయాలన్నారు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలను చేపడతామన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో ప్రాధాన్యత

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**- జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం**




**జగిత్యాల** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించు కుంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధ్యక్షతన గురువారం రోజున ఐడీవోసీ సమావేశ మందిరంలో జరిగిన ఏర్పాటైన జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్ తో పాటుగా అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, దివాకర, ఆర్డీఓ నర్సింహమూర్తి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు దినోత్సవం ప్రాముఖ్యత, గత శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఓటరు అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల్లో జిల్లా అధికార యంత్రాంగం కృషిని కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అభినందించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటుగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించు కుంటుందని వివరించారు. అలాగే, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సైతం జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీలు, మీడియా, వివిధ వర్గాలవారితో పాటు యంగ్ ఓటర్లు సహకరించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలనీ...ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలనీ ...నోటా ను కూడా ఉపయోగించుకునే అవకాశం కూడా వినియోగించు కోవచ్చునన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను, జిల్లా ఎన్నికల ఐకాన్ లను, స్వీప్ కమిటీ ని, అధికారులను ప్రశంసిస్తూ, మెమెంటోలు అందజేశారు.

## దివ్యాంగుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**కావలి** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వికలాంగుల కమిటీ ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమక్షంలో దివ్యాంగులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండవ వెంకట్రావు మాట్లాడుతూ దివ్యాంగులు టిడిపికి ఎందుకు ఓటు వెయ్యాలి అనే అంశంపై చర్చించారు.దివ్యాంగులకు ఇప్పటికీ జగన్ సర్కారు పెన్షన్ పెంచలేదని, రాష్ట్రంలో ఇప్పటికీ దివ్యాంగులకు లోన్లు మంజూరు చేయడం లేదని, అన్న క్యాంటీన్ లను రద్దు చేశారని, వివాహ ప్రోత్సాహక బహుమతులను ఎగనామం పెట్టారని, అనేక రకాలైన నిబంధనలతో ఎలక్ట్రానిక్ మోటర్ వాహనాలను మంజూరు చేయకుండా నిలుపుదల చేశారని, బ్యాక్ లాగ్ పోస్టులను ఇచ్చిన దాఖలాలే లేవని, రాష్ట్రంలో వికలాంగుల కొరకు ఒక్క జగనన్న కాలనీ కూడా మంజూరు చేయలేదని, కనీసం వికలాంగులకు ట్రై సైకళ్లను కూడా మంజూరు చేయలేని చేతకాని జగన్ సర్కారుకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాట్లాడుతూ దివ్యాంగులను గుర్తించి తోలుతుగా వారికి చేదోడువాదోడుగా ఉన్న తెలుగుదేశం పార్టీని మనమంతా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. దివ్యాంగుల అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వైయస్సార్ ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు ఎటువంటి న్యాయం జరగలేదని, దివ్యాంగుల శ్రేయస్సును ఎల్లప్పుడూ కోరుకునే తెలుగుదేశం పార్టీని ఈసారి మనమంతా గెలిపించుకోవాలని కోరారు.

# బాలక్రిష్ణకు బిగిస్తున్న ఉచ్చు

**హైదరాబాద్** హెచ్ఎండీఏ మాజీ ప్లానింగ్ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు ముగిశాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర వెల్లడించారు. ప్రస్తుతం మెట్రో రైల్ ప్లానింగ్ ఆఫీసర్, రెరా సెక్రటరీగా బాలక్రిష్ణ పని చేస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. సమీప బంధువులు, ఆయన స్నేహితులు, సహ ఉద్యోగుల ఇళ్లలో మొత్తం 17 ప్రదేశాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన ఇంట్లో రూ.84.60 లక్షల నగదు, 2 కేజీలు బంగారం, 5.5 కేజీల వెండి, 32 లక్షలు విలువ చేసే వాచ్ లు, 3 విల్లాలు, 3 ఫ్లాట్స్, 90 ఏకరాల భూమి గుర్తించాం. భూమి ఆయన పేరుతో పాటు బినామీల పేరుపై ఉన్నట్లు గుర్తించాం. మార్కెట్ వాల్యూ ప్రకారం భూముల విలువ సుమారు రూ.60 కోట్లు ఉంటుంది. మొత్తం ప్రాపర్టీస్ వ్యాల్యు రూ.75 కోట్ల మార్కెట్ విలువ ఉంటుంది. ఈ సోదాలు ఇంకో నాలుగు చోట్ల కొనసాగుతున్నాయి. శివ బాల కృష్ణపై కేసు నమోదు చేసి, రేపు న్యాయస్థానం ముందు హాజరుపరుస్తం. తదుపరి కస్టడీకి తీసుకుంటాం. కొన్ని విషయాలు ఆయన చెప్పలేదు.. మా విచారణకు సహకరించలేదు. కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంటుంది.శివ బాలకృష్ణ అరెస్ట్ తో ఊఓఆంలో పనిచేస్తున్న మిగతా అధికారుల్లో టెన్షన్ నెలకొంది. ఊఓఆం పరిధి ఏడు జిల్లాల్లో విస్తరించి ఉండగా.. గతంలో అనుమతుల ఇచ్చిన ఫైల్స్ అన్నింటిని పరిశీలించే యోచనలో ఏసీబీ ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్మెంట్స్ కి అనుమతుల్లో వారు భారీగా లంచాలు పొందినట్లుగా ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఎన్నికల కోడ్ రెండురోజుల ముందు భారీ ఎత్తున లాండ్ కన్వర్ వేషన్ జరిగిందని తెలుస్తోంది.

ఉప్పల్ లో బాలకృష్ణ సోదరి ఇంట్లో కూడా సోదాలు ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాలకృష్ణ సోదరి ఇద్దరు కొడుకులు హెచ్ఎండీఏలో బాలక్రిష్ణ దగ్గరే పని చేశారు. బాలకృష్ణ సోదరి కొడుకులు ఇద్దరు బాలకృష్ణ బినామీలుగా ఉన్నట్లుగా గుర్తించారు.హైరైస్ బిల్డింగ్ జోన్ పరిధిలోకి భూముల మార్పు జరిగిందని భావిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ పరిధిలో సైతం భారీగా భూ మార్పిడి జరిగిందని సమాచారం. ఆ రెండు రోజుల్లో రూ.200 కోట్ల భూములు చేతులు మారినట్టు ఏసీబీ గుర్తించింది.

# వసూళ్ల రాజాగా పోలీసులు..

**నెల్లూరు** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో పోలీసుల అక్రమ వసూళ్లకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. మర్రిపాడు వద్ద ఉన్న జాతీయ రహదారి నిత్యం లారీలతో రద్దీగా ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు పోలీసులు అక్రమ వసుళ్ళకు తెరలేపుతున్నారు. రాత్రి పగలు అని తేడా లేకుండా ఇసుక లారీలు, చికెన్ వ్యర్థాలతో వెళుతున్న వాహనాల నుండి వసూళ్లకు పాల్పడుతున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అదే విధంగా ఇసుక లారీల నుండి ,చికెన్ వ్యర్థాలు తరలించే వాహనాల నుండి నెల స్టేషన్ కు మాముళ్లు రూపంలో లక్షల రూపాయలు వసూళ్లకు పాల్పడుతూ ఉన్నారనే ఆరోపను ఉన్నాయి.

# మెడికల్ విద్యార్థిని మృతదేహం లభ్యం

**కాకినాడ** కాకినాడలో విషాదం చోటుచేసుకుంది. మెడికల్ విద్యార్థి మృతదేహం నేమాం గెస్ట్ వద్ద సముద్ర తీరానికి కొట్టుకొచ్చింది. చనిపోయిన వ్యక్తిని కాకినాడ సూర్యనారాయణపురం రంగయ్యనాయుడు వీధికి చెందిన వంకధరి శ్వేతగా గుర్తించారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో శ్వేత ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతోంది.

మృతదేహాన్ని పరిశీలించి ఐడీ కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. శ్వేత ప్రతిరోజూ ఇంటి నుంచే కాలేజీకి వెళ్లి వస్తోంది. బుధవారం ప్రాక్టికల్ క్లాసులు ఉండడంతో ఉదయం కాలేజీ వద్ద ఆమె తండ్రి కుబేరరావు డ్రాప్ చేశాడు. సాయంత్రం తిరిగి కాలేజీ నుంచి తీసుకెళ్లేందుకు వెళ్తుండగా తిమ్మాపురం పోలీసులు నుంచి కుమార్తె మృతదేహం గురించి సమాచారం అందింది. దీంతో శ్వేత కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. శ్వేతి మృతికి గల కారణాలు తెలుసుకోవడానికి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తొలి టెస్ట్ మ్యాచ్ ...భారత్ ఆధిపత్యం

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేదికగా ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ఇండియా, ఇంగ్లాండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ లో గురువారం అనూహ్య ఘటన చోటు చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ చేస్తుండగా.. ఓ అభిమాని సెక్యూరిటీ కళ్లు గప్పి మైదానంలోకి దూసుకొచ్చాడు. విరాట్ కోహ్లి జెర్సీ ధరించిన ఓ వ్యక్తి.. నేరుగా హిట్ మ్యాన్ దగ్గరకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కరించాడు. దీంతో క్రీజులో ఉన్న రోహిత్ ఒక్కసారిగా ఆశ్చర్యపోయి అలా చెయ్యొద్దని వారించారు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే మైదానం నుంచి అతన్ని బయటకు తీసుకెళ్లారు. అనంతరం సదరు అభిమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.అటు, హైదరాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్లు చెలరేగడంతో బ్రిటీష్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. జడేజా, అశ్విన్ చెరో మూడు వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ రెండు, బుమ్రా రెండు వికెట్లతో రాణించారు. పది వికెట్లలో ఎనిమిది వికెట్లను స్పిన్నర్లే తీశారు. ఇంగ్లండ్ బ్యాటర్లను టీమిండియా స్పిన్నర్లు ముప్పుతిప్పలు పెట్టారు. ఓపెనర్లు దూకుడుగా ఆడడంతో స్టోక్స్ సేన, 11 ఓవర్లకు 53 పరుగులతో పటిష్టంగా కనిపించింది. కానీ స్పిన్నర్ల రంగ ప్రవేశంతో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. అశ్విన్, జడేజా, అక్షర్ బౌలింగ్‌కు తోడు ఫీల్డర్లు అద్భుత క్యాచ్‌లు అందుకోవడంతో 155 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి, బ్రిటీష్ జట్టు కష్టాల్లో పడింది. కానీ, సారథి బెన్ స్టోక్స్ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. 88 బంతుల్లో 70 పరుగులు చేసిన స్టోక్స్‌ను బుమ్రా వెనక్కి పంపడంతో... 246 పరుగుల వద్ద ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది.కాగా, తొలి రోజు భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. తొలుత స్పిన్నర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, తర్వాత బ్యాటర్లు సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. దీంతో తొలిరోజును భారత్ సంతృప్తిగా ముగించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో.. 246 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి వికెట్‌కు 80 పరుగులు జోడించారు. 24 పరుగుల వద్ద రోహిత్ వెనుదిరిగాడు. తొలి ఓవర్ నుంచి ధాటిగా ఆడిన యశస్వి జైస్వాల్ 70 బంతుల్లో 9 ఫోర్లు 3 సిక్సులతో 76 పరుగులు చేసి అజేయంగా ఉన్నాడు. బ్రిటీష్ బౌలర్లపై ఆది నుంచి ఎదురుదాడికి దిగిన జైస్వాల్ విధ్వంసకర ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. యశస్వీకి తోడుగా 14 పరుగులతో గిల్ క్రీజులో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో అశ్విన్- రవీంద్ర జడేజా జోడి అరుదైన రికార్డును నెలకొల్పారు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత జోడీగా వీరిద్దరూ నిలిచారు. వీరిద్దరూ కలిసి ఇప్పటివరకు 504 వికెట్లు పడగొట్టారు. అంతకుముందు అనిల్ కుంబ్లే - హర్భజన్ సింగ్ 501 వికెట్లు తీయగా.. వీరిద్దరూ ఆ రికార్డును బద్దలు కొట్టారు.

# కిష్టారంలో ఉద్రిక్తత

**- బొగ్గు బంకర్ దగ్గర గ్రామస్థుల అందోళన**

**ఖమ్మం** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారంలో ఉద్రిక్తత నెలకొంది. బొగ్గు లోడింగ్ శైలో బంకర్ వద్ద అంబేద్కర్ నగర్ వాసులు ఆందోళనకు దిగారు. శైలో బంకర్ నుండి విడుదలయ్యే కాలుష్యంతో రోగాలు పాలౌతున్నం అని ఆందోళనకు దిగారు. ఈ నేపధ్యంలో సత్తుపల్లి డివిజన్ పోలీసులు భారీగా మోహరించారు.

## ఎమ్మెల్యే చక్రపాణిపై అఖిల ప్రియ మండిపాటు

**నంద్యాల** శ్రీశైలం ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డిపై,భూమా అఖిల ప్రియ హాట్ కామెంట్స్ చేసారు. నాపై ప్రెస్ మీట్ పెట్టి కౌంటర్ ఇవ్వడానికి టైం ఉంది కానీ,చనిపోయిన అమ్మాయిని చూడ్డానికి,వారి కుటుంబాన్ని పరామర్శించడానికి నీకు టైం లేదా అని ప్రశ్నించారు.గతంలో సిరసాల కుటుంబం మరియు మీ పార్టీ మాజీ కౌన్సిలర్ కన్నమ్మా వేధింపులకు సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడి ఆత్మహత్యలో నీది,మీ అన్న ప్రమేయం లేదా?? పోస్ట్ మార్టం చేసిన డాక్టర్ చెప్పిన విధంగా ఓ పత్రికలో ఆ అమ్మాయిపై 5 గురు వ్యక్తులు రేప్ చేసి,హత్య చేశారని రాశారు అది తెలుసుకొని మాట్లాడు తమ్ముడు చక్రపాణి అని అన్నారు.నా తల్లిదండ్రులు చనిపోతే నేను ఎమ్మెల్యే,మంత్రిని అయ్యాను సరే మరి నేను ఒట్లేపిస్తే నువ్వు ఎమ్మెల్సీవి అయ్యావ్ గుర్తుందా!! మీ వెంచర్లో చనిపోయిన ఆ అమ్మాయికి న్యాయం జరిగే వరకు పోరాడుతా!! నేను పక్కా ఆధారాలు ఉంటేనే మాట్లాడుతా!!మీ మాదిరి ఆధారాలు లేకుండా మాట్లాడను!! మీ అనుచరులు అమ్మాయిలను అత్యాచారం చేస్తే పట్టించుకోవా అని ప్రశ్నించారు.

# చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల శాంతియాత్ర అభినందనీయం

**- బెహ్రాయిన్ ఇండియన్ అంబాసిడర్**



**దోహ** బెహ్రాయిన్ లో తానా ప్రపంచ సాహిత్య వేదిక కన్వీనర్ చిగురుమళ్ళ శ్రీనివాస్ నిర్వహిస్తున్న 100 దేశాలలో శాంతి సద్భావనా ప్రపంచ యాత్ర ఘనంగా జరిగింది. తెలుగు కళా సమితి - బెహ్రాయిన్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి హరిబాబు, పూర్వ అధ్యక్షులు శివ యెల్లపు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వందలాది మంది ప్రవాస తెలుగువారు పాల్గొన్నారు.బెహ్రాయిన్ లోని ఇండియన్ అంబాసిడర్ వినోద్ కే జాకబ్ మాట్లాడుతూ 100 దేశాలలో శాంతి యాత్ర నిర్వహిస్తూ, మానవాళి ని చైతన్య పరచరడం అభినందనీయం అన్నారు. దీనిలో భాగంగా అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన, మొక్కనాట వోయి ఒక్కటైన లాంటి కార్యక్రమాలు నిర్వహించడం భావి తరాలకు ఎంతో అవసరం, వీరి కృషి శ్లాఘనీయం అన్నారు. టీకేఎస్ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించడానికి, విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చాటటానికి సాహిత్యం ద్వారా సామాజిక చైతన్య కలిగించడానికి శ్రీనివాస్ "వందే విశ్వమాతరమ్" పేరుతో వంద దేశాల శాంతి సద్భావనా యాత్ర నిర్వహించటం అభినందనీయమని అన్నారు.చిగురుమళ్ళ మాట్లాడుతూ తానా మరియు 100 దేశాలలో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, వందేవిశ్వ మాతరమ్ చైర్మన్ జయశేఖర్ తాళ్ళూరి సారథ్యంలో ఈ బృహత్ అక్షర యజ్ఞం జరుగుతోంది.నవంబర్ తొమ్మిదో తారీఖున బోట్స్ వానాలో ప్రారంభించి, ఆఫ్రికా ఖండంలోని దేశాల యాత్ర అనంతరం రెండవ దశలో భాగంగా మధ్య ప్రాచ్య దేశాల శాంతి యాత్ర నిర్వహిస్తున్నాము. మానవ ప్రవర్తనలో పరివర్తన తీసుకురావడం సాహిత్యం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. మధ్య ప్రాచ్య దేశాల యాత్ర కన్వీనర్ లుగా సుధాకర్ కుదరవల్లి, విక్రమ్ సుఖవాసి వ్యవహరిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఫనిభూషణరెడ్డి .టి, వంశీధర్. జి, ప్రవీణ్ సీ. హెచ్, ఫణి హనుమంతరావు, విజయేంద్ర రెడ్డి, రామ శ్రీను, శ్రీనివాస్ రెడ్డి. సి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో భువనేశ్వరి పర్యటన

**ఉప్పలగుప్తం** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం పర్యటించారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన సమయంలో వేదనకు గురై మృతి చెందిన ఇద్దరు టీడీపి కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో సలాది విశ్వనాథం కుటుంబాన్ని పరామర్శించి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్ ను కుటుంబీకులకు భువనేశ్వరి అందజేశారు. అలాగే అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామానికి చెందిన టీడీపి కార్యకర్త నడింపల్లి పుల్లం రాజు కుటుంబాన్ని పరామర్శించి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్ ను కుటుంబీకులకు భువనేశ్వరి అందించారు. ఇరు కుటుంబాల యోగ క్షేమాలను భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. భువనేశ్వరి వెంట టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ల సృష్టికర్తలు అరెస్టు

**రంగారెడ్డి :** నార్సింగి లో ఘరానా మోసం బయటపడింది. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిని ఘనులు ఓషియన్ పార్క్ భూములను అమ్మకానికి పెట్టారు. ఆసియా రిసార్ట్స్ కు చెందిన 4 ఎకరాల భూములకు నకిలీ డాక్యుమెంట్లు శివప్రకాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగాల చంద్ర అలియాస్ శ్రీనివాస్ గుప్తా సృష్టించారు. నార్సింగి పోలీసులు నిందితులను అరెస్టు చేసారు.

# బాలానగర్ సిసిఎస్‌ను ప్రారంభించిన సీపీ మహంతి

**మేడ్చల్** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలనగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన సి సి ఎస్ పోలీస్ స్టేషన్ ను సిపి అవినాష్ మహంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి బాలనగర్ శ్రీనివాస్ రావుతో పాటు డిసిపి క్రైమ్స్ నర్సింహ,అడిషనల్ డిసిపి నర్సింహారెడ్డి ఎసిపి క్రైమ్స్ ఎసిపి అసిబుల్లా,5సిసిఎస్ పోలీస్ స్టేషన్ల సిఐ లు పాల్గొన్నారు. సీపీ మాట్లాడుతూ బాలనగర్ జోన్ లో క్రైమ్స్ నియంత్రణ ను అదుపులో ఉంచేల నిరంతరం అప్రమత్తతతో ఉండి ప్రజల్లో పోలీసుల పనితీరుపై మన్ననలు పొందాలన్నారు..

## ఎబివిపి నాయకురాలిపై పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గం

**మానకొండూరు** ఏబీవీపీ మహిళా నాయకురాలిపై పోలీసులు వ్యవహరించిన తీరును సభ్యసమాజం అసహ్యించుకుంటోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఝాన్సీ ప్రజల కోసం నిజాయితీగా, శాంతియుతంగా పోరాడుతున్న నాయకురాలు. ఆమెను జుట్టుపట్టకుని స్కూటర్ పై బరబరా ఈడ్చుకుంటూ లాక్కుపోతారా? ఇంతకంటే హేయమైన చర్య ఉంటుందా? సభ్య సమాజం అసహ్యించుకుంటోంది"అని మండి పడ్డారు. తక్షణమే సమగ్రమైన న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హబ్సీపూర్ గ్రామ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల** జగిత్యాల సబ్ జైలులో ఉన్న హబ్సీపూర్ గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి ని ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు. సర్పంచ్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు. హైదరాబాద్ లో ఏబివిపి కార్యకర్తను జుట్టు పట్టి అమానుషంగా లాక్కళ్ళారు. ఇది ఖాకీల రాజ్యమా.. కాంగ్రెస్ రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదేనా ఫ్రెండ్లీ పోలీస్ విధానం. గతంలో మా ప్రభుత్వం ఎవరిపై అక్రమ కేసులు పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి వాగ్దానాలు ప్రజలకు చేరేంతవరకు పోరాటం చేస్తామని ఆమె అన్నారు.

# డ్రగ్ పెడ్లర్‌లు అరెస్టు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాలో నిషేధిత డ్రగ్స్ అమ్ముతూ డ్రగ్ పెడ్లర్ ను పోలీసులు పట్టుకున్నారు. నందికందిలోని రాం దేవ్ రాజస్థాన్ దాబాలో మత్తు పదార్థాలు అమ్ముతూ ఇద్దరు నిందితులు దొరికారు. రాజస్థాన్ కి చెందిన డ్రగ్ పెడ్లర్ మూలారాం (28) తో పాటు జగ్ జీవన్ (23) ని రెడ్ రెడ్ హ్యాండెడ్ గా ఎక్సయిజ్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి హెరాయిన్ తయారు చేసే మత్తుపదార్థం స్వాధీనం చేసుకున్నారు. ప్రతి మూడు నెలలకోసారి రాజస్థాన్ నుంచి మత్తుపదార్థాలు తెచ్చి డ్రగ్ పెడ్లర్ మూలారం అమ్ముతున్నాడు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- లింగాల తహాశీల్దార్ ఉమా**

**నాగర్ కర్నూల్** ప్రజాస్వామ్యంలో ఓటరుదే కీలకపాత్ర అని, దేశాభివృద్ధికి సుపరి పాలన అందించే మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటర్లకు ఉందని నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండల తహాశీల్దార్ ఉమా అన్నారు.

భారత ఎన్నికల వ్యవస్థాపక దినోత్సవం, 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా లోని లింగాల మండలం లో విద్యార్థులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన మై భారత్ హోమ్ పాటను ప్రదర్శించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని, ప్రతి ఏడాది ఓటరు జాబితా సవరణ ఉంటుందని, 18 ఏళు నిండిన వారు తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటుకున్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శేఖర్, బి ఎల్ వోలు సతీష్. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# పానగల్ ఎంపీపి శ్రీధర్ రెడ్డిపై ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు హత్యాయత్నం

**- ఒంటి పై డీజిల్ చల్లి అంటించెందుకు యత్నం**

**- నిందితులను అరెస్ట్ చేయాలనీ పోలీస్ స్టేషన్ ముట్టడించిన గులాబీ దండు**

**నాగర్ కర్నూల్** వనపర్తి జిల్లా పానగల్ మండల ఎంపీపీ శ్రీధర్ రెడ్డి పై పానుగల్ కు చెందిన ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు హత్యా యత్నానికి పాల్పడ్డారు.బుధవారం రాత్రి 9 గంటల సమయంలో పెద్దమ్మ గుడి వద్ద మాట్లాడుకుంటూ వుండగా కొందరి ప్రోత్సాహంతో అటుగా వచ్చిన గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఆది శ్రీను,ఆది స్వామి ఇద్దరు వచ్చి మాకు దళిత బంధు రాకపోవడానికి నీవే కారణం అంటూ నిన్ను చంపుతాం అని దుర్భాషలడుతూ వెంట తెచ్చుకున్న డీజిల్ ను ఒంటి పై చల్లి అంటించేందుకు ప్రయత్నించగా అక్కడ వున్న వారు విడిపించగా వాళ్లపై కూడా దాడి చేయడంతో క్రింద పడ్డారు.నిన్ను ఈ రోజు ఎలాగైనా చంపుతాం అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ కొట్టారు.

వెంటనే ఎంపీపీ స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చెయ్యగా ఇద్దరినీ స్టేషన్ కు పిలిపించి వెంటనే వదిలివెయ్యడంతో సదరు వ్యక్తులు మళ్ళీ వచ్చి ఎంపీపీ తల్లి,తండ్రిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేసేందుకు ప్రయత్నించారు.నీ కొడుకును ఎలాగైనా చంపుతామని,గతంలో రెండు సార్లు తప్పించుకున్నాడు అంటూ తిట్టారు.ఇట్టి సంఘటన బయటకు తెలియడంతో రాత్రి నుండి తెల్లవారే వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్టేషన్ వద్ద వుండి ఎంపీపీ వెంట ఉన్నారు..

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో స్టాక్ మార్కెట్ పై అవగాహన సదస్సు

**పెద్దపల్లి** స్టాక్ మార్కెట్ లో ఒడిదుడుకులపై పెట్టుబడిదారులకు అవగాహన అవసరమని మెటల్ అండ్ ఎనర్జీ సంస్థ సీనియర్ ప్రతినిధి వెంకట కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల బీకాం, ఎంకాం విద్యార్థినులకు మూలధన మార్కెట్లలో మదుపు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టే ముందు ఆయా సంస్థల పురోగతి, వ్యాపార వాణిజ్యస్థాయి, మార్కెట్లో షేర్ క్యాపిటల్, టర్నోవర్, ఉద్యోగుల సంఖ్య, తదితర విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు.

అలాగే అగ్రశ్రేణి కార్పోరేట్ సంస్థల పని తీరు, పరిశీలించాలని, స్టాక్ కు కమోడిటీకి వ్యత్యాసాలతో పాటు కమోడిటీలో వర్తకం చేస్తున్నప్పుడు కలిగే ప్రయోజనాలను వాటిలో రిస్క్ నష్టాలను వివరించారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే. రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమైన కమిషనర్

**- పదో వార్డులో స్పెషల్ డ్రైవ్**

**తాడేపల్లిగూడెం** స్థానిక పాతూరు పదో వార్డులో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యంలో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు పాల్గున్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు వార్డులో నే తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు,వాటర్ సమస్యలను పరిష్కరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ మాట్లాడుతూ వార్డులో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో ఎలాంటి చెత్త, నీరు నిలవ లేకుండా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అభివృద్ధి విషయంలో నియోజకవర్గాన్ని ముందు వరుసలో పెట్టడం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకే చెల్లిందని, నియోజకవర్గం లో ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం వల్ల నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేవని భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు పెనుగొండ ఆంజనేయులు, అల్లం ధనకొండ, చామన ప్రసాదు, ఆరిమిల్లి రవి, కోడే శ్రీను తదితరులు పాల్గొన్నారు,

# ప్రకృతిని కాపాడుకోవడమే నిజమైన దైవత్వం

- అన్ని మత గ్రంథాలలో "దైవం ప్రకృతి నుంచే ఆవిర్భవించింది"
- రోజుకు ఒక్క నిమిషం పర్యావరణం కోసం....
- ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి పిలుపు

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి పిలుపు మేరకు గత పది సంవత్సరాలుగా " ప్రపంచ పర్యావరణ సంస్థ "వివిధ స్థాయిలలో, వివిధ వర్గాలలో అనేక పర్యావరణ అవగాహన సదస్సులు నిర్వహించింది .చాలా మంది మేధావులు శాస్త్రవేత్తలతో కలిసి పని చేసి ఢిల్లీ నుండి గల్లీ వరకు కాలుష్యభూతం పైన యుద్ధం ప్రకటించింది. పర్యావరణం పై అన్ని వర్గాల ప్రజలలో చైతన్య పరిచింది భవిష్యత్తులో కూడా చైతన్య పరుస్తూనే ఉంటుంది. కనీసం రోజులో ఒక్క నిమిషం పర్యావరణం కోసం ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ అంతర్జాతీయ పర్యావరణవేత్త డాక్టర్ హరి ఇప్పనపల్లి గౌరవ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ప్రముఖ సామాజిక తత్వవేత్త ఆర్ కృష్ణయ్య సమక్షంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ అధ్యక్షతన హైదరాబాద్ నగరంలోని యూసఫ్ గూడా లో ఉన్న "శ్రీ జ్ఞానోదయ భారతి ఎస్బిబి "హైస్కూల్లో పర్యావరణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు భద్ర మరియు ట్రెజరర్ మరియు భారత కేంద్ర ప్రభుత్వ ఆహార సలహా మండల సభ్యులు రిజ్వాన్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ కుమార్ యాదవ్ ప్రిన్సిపాల్ సునీత రాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడమే నిజమైన దైవత్వం పండుగలన్నీ పర్యావరణహితంగా జరుపుకుందాం ప్రియమైన ప్రకృతి ప్రేమికులారా అందరికీ వందనం ప్రకృతి మాత మనందరినీ ప్రాధేయపడి అడుగుతుంది. అన్ని మతాలలో అన్ని గ్రంథాలలో "దైవం ప్రకృతి రూపం ప్రకృతినుంచే దైవం ఆవిర్భవించింది" సర్వ మతాల సమ్మేళనం సర్వమతాల సారాంశం ఏమి చెబుతుందంటే సర్వజీవుల్ని ప్రేమించండి సకల జీవుల్ని సంరక్షించండి సర్వజన హితం కోసం సమాజ హితం కోసం ముందుకు సాగమని చెప్తుంది వాటన్నిటి సారాంశాల బోధని వాటన్నింటి ఏకైక నినాదమే పర్యావరణ పరిరక్షణకై విశ్వ మానవులంతా ఏకమవుదాం అన్న నినాదాన్ని వివాదాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లడమే మన అందరి ముందున్న ఏకైక లక్ష్య మన్నారు.నేడు పండుగలన్నీ ప్రకృతి హితంగా కాకుండా వికృతంగా జరుపుకుంటున్న మనం ప్రతి సందర్భంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా వాడి పారేస్తున్నాం అన్ని హంగులు హార్భాటాలకు మనకు మనమే కల్పించుకొని వినాశనాన్ని విధ్వంసం డబ్బులు ఇచ్చి కొను తెచ్చుకుంటున్నామన్నారు. అంతేకాకుండా వాటితో పాటు రోగాలను కొనితెచ్చుకొని హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నాం ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు అందరికీ అన్ని తెలిసి కూడా తెలియనట్లు జీవిస్తున్నాం ఎవరో వచ్చి చెప్తే తప్ప నాకెందుకులే అని సోయి లేకుండా ప్రవర్తిస్తున్నట్టు పర్యావరణం పట్ల మనందరం ప్రవర్తిస్తున్నాం. ఇప్పటికైనా రోజుల్లో ఒక్కసారి అయినా ఒక్క నిమిషమైనా ఆలోచించాల్సిన తక్షణ అవసరం కర్తవ్యం మనుషులమైన మన అందరి మీద ఉంది మనుషులుగా జీవించడం గొప్పేమీ కాదు ప్రకృతిని ప్రేమించే మంచి మనసున్న మనుషులుగా జీవించడమే ఇప్పుడు మనందరి ముందున్న ఏకైక సవాల్ వేల సంవత్సరాల గా మానవ సమాజానికి వివిధ రకాల జంతువులకు వివిధ రకాల జంతు సమూహాలకు జీవవైవిద్యానికి ప్రకృతి నిరంతరం ఆహారాన్ని ఆవాసాన్ని అందిస్తూనే ఉంది ఈనాటి వరకు ఏ రోజు నాకు ఇది కావాలి మీరు చేస్తారా చస్తారని ప్రకృతి ఎప్పుడు అడగలే మనల్ని ఇక ముందు కూడా అడుగుతదని నమ్మకం లేదు కానీ ఒకటి మాత్రం నిజం భవిష్యత్తును తలుచుకుంటేనే ఆందోళనకరంగా ఉంది 20వ శతాబ్దం మనిషి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ సంపాదించాము సాధించాము అని ఆనందిస్తూనే యావత్ ప్రపంచ మానవాళిని కేవలం ఒక చిన్న కరోనా లాంటి వైరస్ ల గడగడలాడించింది వైట్ హౌస్ మొదలుకొని హౌస్ లేకుండా రోడ్లమీద పడుకునే సామాన్యుడి వరకు కరోనా ఖబంధ హస్తాల నుండి బయటపడడం ఎలాగని ఎన్నో రకాల ప్రయత్నాలు చేయడం జరిగింది.అయినప్పటికీ మానవ సమాజంలో ఏ విధమైనటువంటి మార్పు లేకపోవడం ప్రకృతి కన్నెర్ర చేస్తుంది మనిషి మనిషి ఎదురుపడితే కనీసం పలకరించుకోలేని దయనీయమైన సంఘటన నుంచి మనిషి ఎన్నో కొన్ని పాఠాలు గుణపాటాలు నేర్చుకోనైనా ప్రకృతిని సంరక్షించుకుంటాడు భవిష్యత్తు తరాలకు ప్రకృతిని ఆస్తిగా అందిస్తాడని ప్రకృతి ఆశతో ఎదురుచూసింది కానీ ఏమి లాభం ఒక్క శాతం కూడా మానవ సమాజంలో ప్రకృతి దైవంతో సమానం ప్రకృతి సంరక్షణ అసలు సిసలైన దైవ కార్యక్రమంగా భావించలేకపోవడం మనందరి దౌర్భాగ్య మన్నారు. వీటన్నింటి నుంచి మానవ సమాజాన్ని చైతన్యపరిచి పర్యావరణాన్ని పరిరక్షించడమే అసలైన దైవ కార్యక్రమము ప్రకృతిలోనే దైవం ఉంది ప్రకృతి దైవంగా మనందరం భావించాలి మనం భవిష్యత్తు తరాలకి ప్రకృతిని వారసత్వ సంపదగా అందించాలని ప్రపంచ పర్యావరణ సంస్థ మనందరికీ విజ్ఞప్తి చేస్తుంది. అందుకోసం ఎవరికి వారు స్వచ్ఛందంగా మేము ఈ పరిసరాలలో మా మా ప్రాంతాలలో పని చేస్తూనే మన ప్రపంచ పర్యావరణ సంస్థతో కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తుంది అనంతరం గౌరవ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య గారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అన్ని నగరాలలో అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడి పారేయడం మూలంగా భవిష్యత్తు తలుచుకుంటేనే భయం వేస్తుందని, ముఖ్యంగా విద్యార్థులు రేపటి తరం కోసం భవిష్యత్తు పర్యావరణాన్ని కాపాడుకోపోతే భూమ్మీద మానవజాతి అంతరించిపోయే ప్రమాదం వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ ని కేవలం పేపర్ల కోసం కాకుండా ప్రపంచ పర్యావరణ లాంటి సమస్యను ముందు వరుసలో పెట్టి రోజు కనీసం కోటి మంది విద్యార్థులని ఈ సమస్త చైతన్యవంతులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది కాబట్టి పర్యావరణం కోసం నిజాయితీగా పనిచేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతితులు ముందు వరుసలో ఉండే ముందుకు నడిపించాలని ఆర్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.అనంతరం నిఖిల్ మాట్లాడుతూ ఇప్పటికే అనేక రాష్ట్రాలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని వివిధ స్థాయిలలో ప్రారంభించుకుంటున్నాం నేడు అధికారికంగా భారతదేశంలో ఇక్కడ ప్రారంభించాం భవిష్యత్తులో ప్రతి రాష్ట్రంలో సందర్శించి రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వాలతో పాఠశాల విద్యాశాఖ మంత్రులతో చర్చించి దీనిని నిరంతర కార్యక్రమంలో నిరంతర చైతన్య కార్యక్రమం గా ముందుకు తీసుకెళ్తామన్నారు అనంతరం భద్ర మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ భూమి మీద జీవజాతిని మానవజాతిని సంరక్షించడం కోసం దైవం కంటే పవిత్రమైన ప్రకృతిని కాపాడడానికి ఈ మహా సంకల్పాన్ని మహా యజ్ఞాన్ని ప్రారంభించండి ఎందుకోసం సకలజనులు ముందుకు రావాలని పర్యావరణాన్ని సంరక్షించాలి అని విజ్ఞప్తి చేసారు రిజ్వాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కే విశ్వ మానవులంతా ఏకం అవుదాం అనే నినాదంతో మా సంస్థ ముందుకు సాగుతుంది అందుకోసం ప్రతి విద్యార్థి ప్రతి పౌరుడు మాతో చేతులు కలిపి ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రజలందరి సంస్థగా దీని ముందుకు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రముఖులు మేధావులు శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ హృదయం మీద చేతులు వేసి ప్రకృతి మాతను కాపాడుకుంటాం అని ప్రతిజ్ఞ చేశారు...

# జనసేనకు గ్లాసు గుర్తు కేటాయించడం పట్ల హర్షం

**నంద్యాల :** కేంద్ర ఎన్నికల కమిషన్ తమ జనసేన పార్టీ కి తిరిగి గ్లాసు గుర్తు కేటాయించడం పట్ల ఆ పార్టీ నంద్యాల నియోజకవర్గం నాయకులు రాచమడుగు చందు ,సుందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు వారు మాట్లాడుతూ. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు గ్లాసు గుర్తులను కేటాయించాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించిందని చెప్పారు ఈ ఉత్తర్వులను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు, లీగల్ సెల్ చైర్మన్ సాంబశివ ప్రతాప్ అందజేసినట్లు తెలిపారు రాష్ట్రంలో జనసేన పార్టీ కి అత్యధిక స్థానాలు గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా కార్యకర్తలు, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు,కార్యక్రమంలో సాయి ,గురు, రవి, సంజీవ రాయుడు, తదితరులు పాల్గొన్నారు...

# ఎరిగేరిలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు

**- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన**

**కౌతాళం** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పీఎం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల భాగమే అని మండల ఎంపిడిఓ సుబ్బరాజు పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు వారి ఆదేశాల మేరకు, గురువారము కౌతాళం మండలము ఎరిగేరి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గోవిందు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం " నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బదినేహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఇమ్మానియేల్ రాజు, ఏపీజీబీ నుండి శివుడు, ఏస్ బి ఐ కౌతాళం మేనేజర్ మల్లికార్జున, పంచాయతి సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి, , ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మహమ్మద్ రఫీ , టెక్నికల్ అసిస్టెంట్స్ గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందు ప్రతిజ్ఞ చేసిన ఆనంతరం, అధికారులు పిఎం స్టాండ్ అప్ ఇండియా, జీవన్ జ్యోతీ భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన, పిఎం సురక్ష భీమా యోజన , మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారు వైయస్సార్ కిట్, పోషణ అభియాన్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్టు తో జీహెచ్ఎంసీ, అధికారుల్లో టెన్షన్

**హైదరాబాద్ :** హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్టు, విచారణ.. పలువురు అధికారులను ఉలిక్కిపడేలా చేసింది. ఆయన అరెస్ట్ తో జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, సీడీఎంఏ అధికారుల్లో టెన్షన్ మొదలైంది. బాలకృష్ణ ప్రలోభాలకు గురైన అధికారుల్లో గుబులు మొదలైయినట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ పరిధిలోని బాలకృష్ణ అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులకు క్లియర్ చేసిన ఏఎంయూడీ అధికారులూ భయపడిపోతున్నారు.కాగా.. మార్చి నెలాఖరులో ఇద్దరు అధికారులు రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నుంచి సెలవుపై విదేశాలకు వెళ్లేందుకు ఆ ఇద్దరు అధికారులు ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం. అయితే బాలకృష్ణ విచారణ తర్వాత మరికొందరి పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పటి ఎంఏయూడీ ఉన్నత అధికారి కనుసన్నల్లోనే బాలకృష్ణ ఉన్నారని.. స్వామి కార్యం స్వకార్యం రెండూ చేసుకున్నట్లుగా గుర్తింపు ఉన్న నేపథ్యంలో ఆ ఉన్నతాధికారి పాత్రపైనా ఏసీబీ ఆరా తీస్తున్న పరిస్థితి. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక సదరు అధికారిని ఎంఏయూడీ ఉన్నత పదవి నుంచి గుర్తింపులేని శాఖకు ఇటీవలే సర్కార్ బదిలీ చేసినట్లు సమాచారం.

# నంద్యాలలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలు

నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో,ఉదయానంద ఆసుపత్రి సహకారంతో, నంద్యాలలో ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో "క్యాన్సర్ జబ్బులు - ఆధునిక చికిత్సా విధానాలు" అన్న అంశంపై వైద్య సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ అధ్యక్షతన,ఉదయానంద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవరెడ్డి నిర్వహణలో జరిగిన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో ఉదయానంద ఆసుపత్రి కొత్తగా అత్యాధునిక వసతులతో ఉదయానంద- కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం లాంటిదన్నారు. నంద్యాల ప్రాంత ప్రజలు క్యాన్సర్ చికిత్సకు నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు నంద్యాలలో అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.డాక్టర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో సమగ్ర క్యాన్సర్ చికిత్సలు అందించడానికి అవసరమైన శస్త్ర చికిత్స విభాగం,అత్యాధునిక పరికరాలతో రేడియో థెరపీ, కీమోతెరపి వసతులు ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ క్యాన్సర్ చికిత్సలు అందుబాటులోకి తెచ్చామన్నారు. నంద్యాల, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సదస్సులో ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో సేవలందిస్తున్న క్యాన్సర్ శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్ " రొమ్ము క్యాన్సర్ కు ఆధునిక శస్త్ర చికిత్స విధానాలు" అన్న అంశంపై, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి మెడికల్ ,రేడియేషన్ క్యాన్సర్ నిపుణురాలు డాక్టర్ సుష్మిత "క్యాన్సర్ చికిత్సలో వ్యాధి నిరోధక విధానాలు" అంశంపై, "తల,మెడ శరీర భాగాలలో క్యాన్సర్ శస్త్ర చికిత్సా విధానాలు" అన్న అంశంపై క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి బర్డ్స్ గుండె శస్త్ర చికిత్సల ఆసుపత్రి డైరెక్టర్,ప్రముఖ గుండె శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి,నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ మధుసూదన రావు,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారంతో ఇద్దరు చిన్నారులు మృతి

**జంగారెడ్డి గూడెం** జంగారెడ్డిగూడెం పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. ఫుడ్ పాయిజన్ అయి ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనతో చిన్నారుల కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం నంద్యాల నుంచి ఉపాధి నిమిత్తం కొన్ని కుటుంబాలు జంగారెడ్డిగూడెంకు వచ్చాయి. వీరు జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఏలూరు రోడ్ లో గుడారాలు వేసుకుని జీవిస్తున్నారు. బుధవారం సాయంత్రం వీరిలో కొంత మంది ఒక బండి దగ్గర పానీపూరి తిన్నారు. గురువారం తెల్లవారుజామున విజయ్ , రామకృష్ణ అనే చిన్నారులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఒకరిని ఏలూరుకి మరొకరిని రాజమండ్రి కి తీసుకెళ్లేందుకు బయలు దేరారు. మార్గమధ్యలో ఇద్దరు చిన్నారులు ఒకరి వెంబడి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతదేహాలను జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉండవల్లిని కలిసిన షర్మిల

**రాజమండ్రి** ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ని రాజమండ్రి లోని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.షర్మిల వెంట పల్లం రాజు, గిడుగు రుద్రరాజు, జేడి శీలం,రఘువీరా రెడ్డి సుంకర పద్మశ్రీ ఉన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**కోరుట్ల :** విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ మౌలానా షఫీ నాద్వి ఆకాంక్షించారు..సియాసత్ ఉర్దూ పత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన సియాసత్ కోస్షన్ బ్యాంక్ ను గువారం పట్టణంలోని నౌనేహాల్ ఉర్దూ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా షఫీ నాద్వి,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు,సియాసత్ పాత్రికేయులు సలీం ఫారుఖీ,సీనియర్ పాత్రికేయులుమహ్మద్ సాజీద్ అలీ హాజరై వారి చేతులు మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మౌలానా షఫీ నాద్వి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు..పదో తరగతి చదివే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నౌనేహాల్ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం,ఉపాధ్యాయులు వాసేక్ , ఇద్రిస్, అయాజ్ ఉర్ రెహ్మాన్, వాజీద్ ఖాన్, మౌలానా లాయిఖ్ , హాఫేజ్ సబ్జాద్,మౌలానా జమీర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

ఓటు హక్కును వంద శాతం

# వినియోగించుకోవాలి

**- కలెక్టర్ వెంకటరమణా రెడ్డి**

**- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా వుండాలి**

**- కమిషనర్ హరిత**



**తిరుపతి** ఓటు హక్కును పొందిన ప్రతి ఓటర్ వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని ర్యాలిలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలిని ప్రారంభించిన తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం తిరుపతి పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందర నుండి ర్యాలిగా తుడా కార్యాలయం వెనుక వున్న కచ్చాపి ఆడిటోరియం వరకు ప్రజలు, బూత్ లెవెల్ ఆఫిసర్లు, ఎన్నికల విధుల సిబ్బంది పాల్గొన్నారు. కచ్చపి ఆడిటోరియంలో జరిగిన 14వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని, ఓటు హక్కు సమాజానికి సంబందించిందని తెలిపారు. మీరు ఎన్నుకొనే ప్రభుత్వము మీ హక్కులను కాపాడే ప్రభుత్వంగా ఉండాలంటే అందరూ ఓటు హక్కును వినియోగించు కోవలన్నారు. కులం,మతం,డబ్బులు చూడకుండా వంద శాతం ఓట్లు వేసినట్లు అయ్యితే అద్భుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కు వినియోగంపై జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి హరిత ర్యాలిని ప్రారంభిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, ఇంకా కూడా ఏవరైన ఓటర్ గా నమోదు చేసుకోకుండా వుంటె వెంటనే ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రచురితమైన ఓటర్ లిస్టులో తమ తమ పేర్లను సరి చూసుకోవాలని, పొరబాటున మీ పేర్లు లేకుంటె వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. కచ్చపి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత కమిషనర్ హరిత ఐఏఎస్ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు, ఈ.ఆర్.ఓలకు, ఏ.ఈ.ఆర్.ఓలకు, బి.ఎల్.ఓలకు ప్రశంసాపత్రాలను, 18 సంవత్సరాలు నిండి ఓటర్ గా నమోదైన యువతకు ఓటర్ గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. 5 మంది వయోవృద్ధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, ఆర్డీఓలు, ఈ.ఆర్.ఓలు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్ర ముని, రవిశంకర్ రెడ్డి, శ్రీనివాసులు, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ తాసీల్దార్లు అశోక్ రెడ్డి, రామచంద్ర, జానీ భాష, మునిసిపల్ ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆపిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోజాకు అనిత ఓపెన్ ఛాలెంజ్



**విశాఖపట్నం** వైసీపీ మంత్రి రోజాకు టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, దమ్ముంటే ఏ తప్పు చేయలేదని ఏ గుడిలోనైనా రోజా ప్రమాణం చేయా లని ఛాలెంజ్ విసిరారు. అవినీతి తోటలో రోజా పువ్వులు విరబోస్తున్నా యని వంగలపూడి అనిత విమర్శించా రు. మంత్రి రోజా అవినీతిని నగరి వైసీపీ నేతలే కథలు కథలుగా చెబు తున్నారన్నారు. జగనన్న బాణం తిరిగి వైసీపీకే గుచ్చుకుంటుందని అనిత ఎద్దేవా చేశారు.టీడీపీ మహిళా అధ్య క్షురాలు వంగలపూడి అనిత విశాఖలో మాట్లాడుతూ రోజాను నగరి పొమ్మం టోంది.. జబర్దస్త్ రమ్మంటోంది. అవినీతి తోటలో రోజా పువ్వులు విరబోస్తున్నా యి. మంత్రి రోజా అవినీతిని నగరి వైసీపీ నేతలే కథలు కథలుగా చెబు తున్నారు. చైర్ పర్సన్ పదవి కోసం రోజా తన బినామీలతో 40 లక్షలు తీసుకున్నారు. నేను చేసిన ఆరోపణ లకు కట్టుబడి ఉన్నాను. దమ్ముంటే ఏ తప్పు చేయలేదని ఏ గుడిలోనైనా రోజా ప్రమాణం చేయాలి' అని అన్నారు.

# ఉద్యమాల రథసారథిని గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ఉద్యమకారులకు దక్కుతున్న గౌరవం**

**- టి.జె.ఎస్. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**

**జగిత్యాల** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథ సారథి ప్రొఫెసర్ కోదండరామ్ సార్ కు గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ పదవిని అందజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కోదండరామ్ సార్ కు ఎమ్మెల్సీ పదవి కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ గవర్నర్ తమిలిసై కి, మంత్రి వర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఉద్యమకారులకు నేడు గౌరవం దక్కుతుందని, ఇలాగే అన్ని జిల్లాలలో ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం అందజేయాలని ఈ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఎలాంటి స్వార్థం లేకుండా తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ సిద్ధాంత కర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ సూచించిన విధంగా కట్టుబడి ఉండి సామాన్య ప్రజలకు న్యాయం చేసేందుకు కోదండరాం సార్ నేటికీ అహర్నిశలు ఉద్యమాలు చేశారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసమే కాకుండా ప్రజా స్వామిక తెలంగాణ కోసం, అమర వీరుల ఆశయాల సాధన కోసం, ఉద్యమ ఆకాంక్షల కోసం ఆచార్య కోదండరాం సార్ అనేక నిర్బంధాలు, దాడులు ఎదుర్కొని పాటు పడ్డారని ఆయన వివరించారు. ఇలాంటి ఉద్యమాల రథసారథి ప్రొఫెసర్ కోదండరామ్ నేడు ఎమ్మెల్సీ పదవికి ఎంపిక కావడం యావత్ తెలంగాణ ఉద్యమ కారుల గౌరవాన్ని కాపాడిందన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం

**కౌతాళం** కౌతాళం మండలం లోనివికసిత్ భారత్ ఎరిగేరి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం దగ్గర, సర్పంచ్ గోవిందు అధ్యక్షతన "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం " నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, బదినేహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఇమ్మానియేల్ రాజు, ఏపీజీబీ నుండి శివుడు, సబీఐ కౌతాళం మేనేజర్ మల్లికార్జున, పంచాయతి సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి, ఎంజైరేగ్స్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మహమ్మద్ రఫీ , టెక్నికల్ అసిస్టెంట్స్ గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందు ప్రతిజ్ఞ చేసిన ఆనంతరం, అధికారులు పీఎం జేజేబు, పీఎం సబవై, పీఎంజడేవై , స్టాండ్ అప్ ఇండియా, పీఎం జీవన్ జ్యోతీ భీమా యోజన, పీఎం అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన, పీఎం సురక్ష భీమా యోజన , మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారు వైస్సార్ కిట్, పోషణ అభియాన్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# కాళేశ్వరంలో మెగా మోసం.. ఎండగట్టిన కాగ్

4,70,000 ఎకరాలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో ప్రాజెక్టు వ్యయం రూ.85,596.58 కోట్లకు పెరిగింది. కానీ, రీడిజైన్‌తో టార్గెట్ కమాండ్ ఏరియా 52.22 శాతమే పెరిగింది. ప్రాజెక్టు వ్యయం మాత్రం 122 శాతం పెరిగింది. ప్రాజెక్టు పనుల పరిధిలో మరిన్ని చేర్పులు, మార్పులు జరిగాయని, ఫలితంగా ప్రాజెక్టు వ్యయం రూ.1.49 లక్షల కోట్లకు పెరుగుతుందని కాగ్ వివరించింది.

### భారీగా అప్పులు..

కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసిందని కాగ్ వెల్లడించింది. 2016 ఆగస్టులో కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)ను ఏర్పాటు చేసింది. 2022 మార్చి నాటికి కేఐపీసీఎల్ మొత్తం రూ.87,449.15 కోట్ల రుణ మొత్తానికి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో 15 రుణ ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇందులో నిర్మాణ సమయంలో వడ్డీ మొత్తం రూ.11,220.22 కోట్లు ఉన్నాయి. ఈ రుణాలపై 7.8 శాతం నుంచి 10.9 శాతం వరకు వడ్డీ లభిస్తుందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. ఆయా రుణ ఒప్పందాల్లో పొందుపరిచిన రీపేమెంట్ షెడ్యూళ్ల ప్రకారం ఈ రుణాలను 12 ఏళ్లలో 48 త్రైమాసిక లేదా 144 నెలవారీ వాయిదాల్లో చెల్లించాల్సి ఉంది.

### కేఐపీసీఎల్‌ను పట్టించుకోకుండా..

కేఐపీసీఎల్ ఏర్పాటు సందర్భంగా జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రుణాలు తిరిగి చెల్లించేందుకు కార్పొరేషన్‌కు అంకితభావంతో గణనీయమైన ఆదాయం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలి. కానీ, రుణాలు వచ్చిన తర్వాత దానిని ప్రభుత్వం పట్టించుకోలేదు. కేఐపీసీఎల్‌కు ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో ఈ రుణాలు, వాటిపై వడ్డీల చెల్లింపు భారం అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వంపై పడిందని కాగ్ వెల్లడించింది.

### వార్షిక భారం రూ.14,426 కోట్లు..

కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా సేకరించిన రుణాలు తిరిగి చెల్లించడానికి ప్రభుత్వంపై ఏటా రూ.14,462 కోట్ల భారం పడుతుందని కాగ్ తెలిపింది. వీటితోపాటు లిఫ్టుల నిర్వహణకు మరో రూ.10,374 కోట్ల విద్యుత్ చార్జీలు, ఆపరేషన్, మెయింటనెన్స్ చార్జీలు రూ.272 కోట్లు అదనం అని వివరించింది.2024-25 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తయి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని, రాబోయే సంవత్సరాల్లో అప్పులు సహా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణకు ఏటా రూ.25,109,41 కోట్ల నిధులు అవసరమవుతాయని కాగ్ పేర్కొంది. ఈ భారాన్ని ప్రభుత్వం భరించాలంటే వార్షిక బడ్జెట్లలో సాగునీటి రంగానికి భారీగా కేటాయింపులు చేయాల్సి ఉంటుందని తెలిపింది.

### కేటాయింపులు ఎక్కువ..

ఇక గడిచిన ఆరేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు రూ.1,382 కోట? నుంచి గరిష్ఠంగా రూ.5,072 కోట్ల వరకు ఉందని కాగ్ తెలిపింది. ఆరేళ్లలో కేటాయించిన మొత్తం రూ.27,137 కోట్లు కాగా, అందులో రూ.18,659 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు గుర్తించింది. కేటాయించిన బడ్జెట్‌ను కూడా ప్రభుత్వం ఖర్చు చేయలేదని కాగ్ తెలిపింది. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫలాలు అంచనా వేయకుండా భారీగా ఖర్చు పెట్టి తెలంగాణ ప్రభుత్వాన్ని అప్పులు పాలు చేసినట్టుగా కాగ్ గుర్తించింది. దీన్నో ఏటీఎంలా మార్చి గుత్తేదారులకు పంచినట్టుగా కాగ్ సంచలన విషయాలను బయటపెట్టింది

# టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం

శాంతి కుమార్ నేతృత్వంలోని కమిటీ, లా సెక్రటరీ తిరుపతి, జీఏడీ సెక్రటరీ నిర్మలాదేవితో కలిసి టీఎస్‌పీఎస్సీ చైర్‌పర్సన్, సభ్యుల పదవుల కోసం వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించారు. ఆ తర్వాత ఛైర్మన్ పదవికి సంబంధించిన పేర్లతో షార్ట్ లిస్టు చేసి గవర్నర్‌కు పంపగా.మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ ఓకే చెప్పారు. సభ్యుల నియాకం కూడా పూర్తి కానుడంగా త్వరలోనే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చే ఛాన్స్ ఉంది.

# చంద్రబాబు స్క్రిప్ట్‌లో ఏం ఉందో చూడకుండా బట్టీ పట్టారు

జరిగిందో చెప్పాలి.? ఏపీ రాజకీయాలపై ఆమెకు అవగాహన లేదు. వైఎస్‌ఆర్టీపీలో షర్మిలతో పాటు చాలా మంది తిరిగారు. షర్మిలకు చంద్రబాబు స్క్రిప్ట్ రాయించారేమో.? అందులో ఏముందో చూడకుండా ఆమె బట్టీ పట్టారు. జగన్ ఓదార్పు యాత్ర చేపడితే కాంగ్రెస్ ఎంత వేధించిందో అందరికీ తెలుసు. అలాంటి కాంగ్రెస్ పార్టీతో షర్మిల కలవడం విచిత్రంగా ఉంది.' అంటూ ధ్వజమెత్తారు.

### షర్మిల సమాధానం చెప్పాలి

'షర్మిల హఠాత్తుగా ఏపీలో అడుగుపెట్టారు. రావడమే వైసీపీపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఆమెకు ఇక్కడి రాజకీయాలపై అవగాహన లేదు. వైఎస్సార్ పథకాలను తుంగలో తొక్కింది కాంగ్రెస్ పార్టీనే. వైఎస్సార్ కూతురిగా, జగన్ చెల్లెలుగా మాత్రమే షర్మిల ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ ఫ్యామిలీని ఎంత వేధించిందో షర్మిలకు తెలుసు. ప్రజాస్వామ్యంలో పదవులు అన్నీ కుటుంబానికి ఇస్తారా.? తనకు జగన్ ఏం అన్యాయం చేశారో షర్మిల స్పష్టంగా చెప్పాలి. తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు ఆ పార్టీ కోసం పని చేసిన వారికి ఆమె ఏం చేశారు?' అని సజ్జల నిలదీశారు.

### పథకాలు బీజేపీవా.?

రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు బీజేపీవా.? మరెందుకు తాము బీజేపీతో కలిశామని షర్మిల ఆరోపణలు చేస్తారని సజ్జల మండిపడ్డారు. 'ఏం ఆశించి అన్న కోసం తిరిగారో షర్మిల చెప్పాలి' అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ గురించి తాము చేయాల్సిన ప్రయత్నాలు చేశాం కాబట్టే అది ఆగిందని గుర్తు చేశారు. పోర్టుల గురించి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మణిపూర్ విషయంలో షర్మిల తెలంగాణలో ఎందుకు మాట్లాడలేదని ఏపీకి వచ్చాకే ఎందుకు మాట్లాడుతున్నారని నిలదీశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కోసం ఓ ప్లాన్ ప్రకారమే చంద్రబాబు షర్మిలను తెచ్చారని ఆయనకు ఏది అవసరమో అదే షర్మిల మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, షర్మిల మధ్య ఏ ఒప్పందం జరిగిందో బయటపెట్టాలని ధ్వజమెత్తారు. ప్రజలకు అవసరమైన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. చంద్రబాబులా అనవసర గోబెల్స్ ప్రచారం కోసం తాము ఖర్చు చేయడం లేదని అన్నారు.

# పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

పద్మభూషణ్ అవార్డ్ దక్కింది.

### పద్మవిభూషణ్ 2024 విజేతలు

కొణిదెల చిరంజీవి (కళ) - ఆంధ్రప్రదేశ్
ఎం. వెంకయ్య నాయుడు (ప్రజా వ్యవహారాలు) - ఆంధ్రప్రదేశ్
బిందేశ్వర్ పాఠక్ (సామాజిక సేవ) - బిహార్
పద్మా సుబ్రహ్మణ్యం (కళ) - తమిళనాడు
వైజయంతిమాల బాలి (కళ) - తమిళనాడు

### వీరికి పద్మశ్రీ అవార్డులు

మొత్తం 34 మందికి దేశ వ్యాప్తంగా పద్మశ్రీ అవార్డులను ఇచ్చారు. వీరిలో తెలంగాణ నుంచి యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, బుర్రకథ వీణ వాయిద్యకారుడు దాసరి కొండప్పకు పద్మశ్రీలు దక్కాయి. దాసరి కొండప్ప నారాయణపేట జిల్లా దామరగిరి వాసి. ఏపీ నుంచి హరికథ కళాకారిణి డి. ఉమామహేశ్వరికి పద్మశ్రీ వచ్చింది. ఈమె ప్రపంచవ్యాప్తంగా వివిధ స్టేజీలపై ప్రదర్శనలు ఇచ్చిన హరికథ కళాకారిణిగా ఉమా మహేశ్వరికి పేరుంది. ఈమె క్రిష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన వారు.

### తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురికి..

గడ్డం సమ్మయ్య - తెలంగాణ
దాసరి కొండప్ప - తెలంగాణ
డి. ఉమామహేశ్వరి - ఆంధ్రప్రదేశ్

### ఇతర రాష్ట్రాల వారు

భద్రప్పన్ ఎం - తమిళనాడు
జోర్డాన్ లేప్చా - సిక్కిం
మచిహన్ సాసా - మణిపూర్
నారాయణన్ ఈపీ - కేరళ
భాగబత్ పదాన్ - ఒడిశా
శాంతిదేవీ పాశ్వాన్, శివన్ పాశ్వాన్ - బిహార్
ఓంప్రకాశ్ శర్మ - మధ్యప్రదేశ్
రతన్ కహార్ - పశ్చిమ బెంగాల్
సనాతన్ రుద్ర పాల్ - పశ్చిమ బెంగాల్
నేపాల్ చంద్ర సూత్రధార్ - పశ్చిమ బెంగాల్
గోపీనాథ్ స్వైన్ - ఒడిశా
అశోక్ కుమార్ బిశ్వాస్ - బిహార్
స్మృతి రేఖ ఛక్మా - త్రిపుర
జానకీలాల్ - రాజస్థాన్
బాలకృష్ణన్ సాధనమ్ పుథియ వీతిల్ - కేరళ
బాబూ రామ్‌యాదవ్ - ఉత్తర్‌ప్రదేశ్

### సామాజిక సేవ

దుఖు మాఝీ - పశ్చిమ బెంగాల్
సంగ్థాన్‌కిమా - మిజోరం
ఛామి ముర్మూ - ఝార?ండ్
గుర్విందర్ సింగ్ - హరియాణా
జగేశ్వర్ యాదవ్ - ఛత్తీస్‌గఢ్
సోమన్న - కర్ణాటక
పార్బతి బారువా - అస్సాం

### క్రీడారంగం

ఉదయ్ విశ్వనాథ్ దేశ్‌పాండే - మహారాష్ట్ర

### వైద్యరంగం

హేమచంద్ మాంఝీ - ఛత్తీస్‌గఢ్
ప్రేమ ధన్‌రాజ్ - కర్ణాటక
యజ్డీ మాణెక్ షా ఇటాలియా - గుజరాత్

### ఇతర విభాగాలు

సత్యనారాయణ బెలేరి - కేరళ
కె.చెల్లామ్మళ్ - అండమాన్ నికోబార్
సర్బేశ్వర్ బాసుమతరి - అసోం
యనుంగ్ జామోహ్ లెగో - అరుణాచల్ ప్రదేశ్

# ఇండియా కూటమికి బీటలు

ఎక్కడో ఉన్నవారిని ఆహ్వానించారు. ఏం మేం యాత్రకు పనికి రాలేదా? లేక మాకు చెప్పకూడదని అనుకున్నారా? కానీ, మేం వారికి అవసరం. ఈ విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి అని మమత బుధవారం వ్యాఖ్యానించారు. అంతేకాదు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సీట్ల పంపకాల విషయంపైనా పైనా ఆమె అదే స్థాయిలో వ్యాఖ్యలు సంధించారు. మొత్తంగా తామే పోరాడతామని అన్నారు. ఒంటరి పోరుకు సిద్ధమవుతున్నామన్న సంకేతాలు ఇచ్చేశారు.

### ఒంటరి పోరు

సీట్ల కేటాయింపు అంశం మా వ్యక్తిగతం. వేరే పార్టీ వారు మాకు ఆఫర్ ఇవ్వడం ఎందుకు.? మాతో చర్చిస్తే అప్పుడు ఆలోచిస్తాం అని మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరం వెంటనే ఆమె మాట మార్చి తాము ఒంటరిగానే బరిలో దిగుతున్నట్లు స్పష్టం చేశారు. కాగా, బెంగాల్ రాష్ట్రంలో మొత్తం 47 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ, మమతా బెనర్జీ మాత్రం రెండు కన్నా ఎక్కువ సీట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఈ దిశగా కొన్నాళ్ల నుంచి వివాదం రగులుతూనే ఉంది. ఇప్పుడు ఈ వివాదం మరింత పెరిగి, చివరకు సీఎం బెనర్జీ ఒంటరి పోరును ప్రకటించడం గమనార్హం.

### చోటు ఇవ్వం: ఆప్

ఇక, ఇండియా కూటమిలో ఉన్న మరో పార్టీ ఆమ్ ఆద్మీ. ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలో ఉన్న ఈ పార్టీ కూడా తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సీట్ల షేరింగ్‌పై మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 పార్లమెంటు స్థానాల్లోనూ తామే(ఆప్) ఒంటరిగా పోటీ చేయనున్నట్టు ఆయన చెప్పారు. అంతేకాదు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందని సీఎం మాన్ చెప్పారు. దీంతో ఇండియా కూటమిలో ఉత్తరాదికి చెందిన కీలక పార్టీలు ఇలా ఒంటరి పోరుకు సిద్ధం కావడంతో కీలకమైన పార్లమెంటు ఎన్నికలకు ముందు కూటమి సఖ్యత, కలిసి పనిచేసే విషయం పై సందేహాలు ముసురుకున్నాయి. మరి ఈ పరిస్థితులు ఇలానే కొనసాగుతాయో లేక కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జోక్యం చేసుకుని బుజ్జగిస్తారో చూడాలి.

# వైఎస్ కుటుంబాన్ని చీల్చింది జగనన్నే

అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ కుటుంబం చీలిందంటే దానికి కారణం చేజేతులా జగనన్న చేసుకున్నదే అంటూ ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకు సాక్ష్యం దేవుడు, తన తల్లి విజయమ్మ అన్నారు వైఎస్సార్‌సీపీ ఇబ్బందుల్లో ఉంటే 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారన్నారు. వాళ్లను మంత్రులను చేస్తానని చెప్పి మోసం చేశారని పార్టీ కోసం నెలల తరబడి 3,200కి.మీ పాదయాత్ర చేశానని గుర్తు చేశారు. తెలంగాణలో ఓదార్పు యాత్ర చేపట్టానని సమైక్యాంధ్ర కోసం పాదయాత్ర కొనసాగించానన్నారు. ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు స్వలాభం చూసుకోకుండా జగనన్న గెలుపు కోసం అండగా నిలబడి ప్రచారం చేశానన్నారు. సీఎం అయిన తర్వాత వైఎస్ జగన్ మారిపోయారన్నారు. జగన్ రాష్ట్రాన్ని బీజేపీకి బానిసగా చేశారని షర్మిల మండిపడ్డారు. బీజేపీకి జగన్ కీలుబొమ్మగా మారారని ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేరు, ఎంపీ లేరు కానీ ఇక్కడ బీజేపీ రాజ్యం ఏలుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని, పార్టీని బీజేపీ వద్ద జగన్ తాకట్టు పెట్టారని మండిపడ్డారు. వైఎస్ వారసులు అని చెప్పుకుంటే సరిపోదని, ప్రజలకు పనులు చేయాలి అని విమర్శించారు. రాజధాని, పోలవరం ఏమయ్యాయని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తన కుటుంబం చీలిపోతుందని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరానని తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తారన్నారు విమర్శలు చేస్తారని తెలుసన్నారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తారని తెలిసినా కూడా అన్ని ఆలోచించుకునే బరిలోకి దిగానన్నారు.సీఎం జగన్ నిన్న పెద్దపెద్ద మాటలు మాట్లాడారని ప్రభుత్వ డబ్బు ఖర్చు పెట్టి సదస్సులో మాట్లాడారన్నారు. ఎమ్మెల్యేలకు కూడా సీఎం కనిపించరని నియంతలా మారి పెద్దపెద్ద కోటలు కట్టుకున్నారన్నారు. ఎంత మంది కష్టపడి త్యాగాలు చేస్తే జగన్ సీఎం అయ్యారో గుర్తు పెట్టుకోవాలన్నారు. పక్కన ఉన్న వారందరినీ ఎందుకు దూరం చేసుకుంటున్నారుని.. వైఎస్ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి నక్కకి నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. అభివృద్ధి లేకుండా రాష్ట్రం దయనీయ స్థితిలో ఉందంటే దానికి కారణం సీఎం జగనే అంటూ ధ్వజమెత్తారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలల ప్రాజెక్టు పోలవరమని 1941లో దాన్ని నిర్మించాలనుకుంటే ఏ నాయకుడూ సాహసం చేయలేదని వైఎస్ సీఎం అయిన 6 నెలల్లోనే శంకుస్థాపన చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వైఎస్ కలల ప్రాజెక్ట్ రాజశేఖర్ రెడ్డి వెళ్లిపోయిన తర్వాత టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరంను పట్టించుకోలేదన్నారు. రాజధాని, పోలవరం ఏమయ్యాయని వైఎస్ వారసులు అని చెప్పుకుంటే సరిపోదు పనులు చేయాలన్నారు. వైఎస్సార్ పథకాలు ఒక్కటి రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు షర్మిల. ఇది రైతు రాజ్యం కాదు, వైఎస్సార్ సుపరిపాలన అంతకన్నా కాదన్నారు. 30 వేల టీచర్ పోస్టులు భర్తీ కోసం నోటిఫికేషన్ వేయలేదన్నారు. కాంగ్రెస్ బలం పెరిగిందేని అందుకే అటెన్షన్ పెరిగిందన్నారు. వైఎస్సార్ ప్రజల మనిషి ప్రజల మధ్యే జీవించాడని షర్మిల గుర్తుచేశారు.

# ఫిబ్రవరి మొదటి వారంలో మరో 2 గ్యారెంటీలు

చేసిన విధ్వంసాన్ని సరిదిద్దాలన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసినా, ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నామని చెప్పారు. కొందరు తనను మేస్త్రీ అంటూ విమర్శలు చేస్తున్నారని.. దానిపైనా కౌంటర్ ఇచ్చారు. 'అవును.. నేను మేస్త్రీనే. తెలంగాణను పునఃనిర్మించే మేస్త్రీని. ఇదే కాదు బిడ్డా. మిమ్మల్ని గోతిలో పాతిపెట్టి ఘోరీ కట్టే మేస్త్రీని నేనే. ఈ నెలాఖరులో ఇంద్రవెల్లి వస్తాను. కాస్కోండి.' అంటూ సవాల్ విసిరారు.

### బీఆర్ఎస్ ను తరిమికొడదాం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపరులు, కోటీశ్వరులను రాజ్యసభకు పంపించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బలహీన వర్గాల బిడ్డలు శామ్యూల్, వెడ్మ బొజ్జుకి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చి గెలిపించిందని అన్నారు. రైతు బిడ్డనైన తాను కాంగ్రెస్ లో సీఎంగా ఎదిగానని.. పార్టీలో అందరికీ అవకాశాలు ఉంటాయని చెప్పారు. లోక్ సభ ఎన్నికలు అత్యంత కీలకమని.. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించామని, పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొడదామని పిలుపునిచ్చారు. త్వరలో పులి వస్తుందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని పులి వస్తే బోనులో పెట్టి బొంద పెడతామని మండిపడ్డారు. అభ్యర్థులను మారిస్తే గెలిచే వారమని బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మార్చాల్సింది అభ్యర్థులను కాదు కేసీఆర్ కుటుంబాన్ని' అంటూ ఎద్దేవా చేశారు. మోదీ, కేసీఆర్ ఒక్కటేనని రేవంత్ దుయ్యబట్టారు.

### రాహుల్ ను ప్రధానిని చేయాలి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. 18 ఏళ్లకే ఓటు, యువతకు కంప్యూటర్లు పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పోరాడినప్పుడు ఈ బీజేపీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేశం కోసం కాంగ్రెస్ నాయకులు త్యాగాలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ నాయకులు దేశం కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

# మోదీ-షాలవి ప్రభుత్వాల్ని కూల్చే కుటిల రాజకీయాలు

ఉసిగొల్పి ప్రతిపక్ష నేతలను బెదిరిస్తున్నారని అన్నారు. బీజేపీ బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు ఎవరూ భయపడబోరని అన్నారు. కేసీఆర్ ఎప్పుడూ బీజేపీని నిలదీయలేదని కాంగ్రెస్‌పైనే ఎప్పుడూ విమర్శలు చేసేవారని ఖర్గే గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం ఒకసారి పాకిస్తాన్ ను మోదీ బూచీ చూపిస్తారని మరోసారి దేవుడ్ని వాడుకుంటారని అన్నారు. మోదీ నేతృత్వంలో ధరలు పెరిగిపోయాయని అన్నారు. సామాన్యుల ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రాహుల్ న్యాయ యాత్ర చేస్తున్నారని. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు అదే జోష్‌తో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మల్లిఖార్జున ఖర్గే పిలుపు ఇచ్చారు. "రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి. బూత్ ఏజెంట్ల బాధ్యత చాలా ఉంది. అత్యంత కీలకమైన పని ఉంది. మీరు చేసిన కృషి ఫలితంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చింది. ఆరు గ్యారంటీలు ఇచ్చాము అప్పుడే రెండు గ్యారంటీలు అమలు చేశాము. మనం ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అన్ని అమలు చేస్తాం మోదీ గతంలో మోడీ గ్యారంటీ అని పత్రికలలో ప్రకటనలు ఇచ్చారు. రెండు కోట్ల ఉద్యోగాల గ్యారంటీ ఏమైంది. నల్లధనం వెనక్కు తెప్పిస్తాం అన్నాడు ఏం అయింది. రాబోయే పార్ల మెంట్ ఎన్నికలలో మోడీ అన్ని హామీలపై ప్రశ్నిస్తాం. దేశంలో తువాటకు పనులు లేవు రైతులకు పనులు లేవు. పని లేకపోతే ప్రజలకు ఉపాధి ఎలా. వారి కడుపు ఎలా నిండుతది. దేశంలో యువత ఉన్నారు వారికి ఉపాధి లేదు. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు" అని ఖర్గే మాట్లాడారు.

# ఆ విషయంలో బట్టలిప్పి నిలబెడతాం

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేశామని బాధ పడుతున్నారన్నారు.సీఎం దావోస్ వెళ్లి ప్రపంచ వేదికపై అసత్యాలు చెప్పారని, రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే నని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది కేవలం ఢిల్లీ పర్యటనలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని, కానీ కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకోవడం వల్లే తాము ప్రజల బాగు కోసం స్పందిస్తున్నామన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త సచివాలయం కడితే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు కొత్త సీఎం క్యాంప్ ఆఫీస్, కొత్త హైకోర్టు ఎలా కడుతున్నారని ప్రశ్నించారు. సీఎం మారినప్పుడల్లా కొత్త క్యాంప్ ఆఫీసులు వస్తాయా అంటూ ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా ప్రతినిధులకు అవమానం జరుగుతుందన్నారు.

# టీబీ రహిత దేశంగా మార్చాలి.. సర్పంచ్ కళ గోపాల్



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లోని నడిమి తండాలో సర్పంచ్ మలవత్ కల గోపాల్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజేష్ మాట్లాడుతూ పథకాల అమలు ఇప్పటివరకు ఒక తీరు ఇప్పటినుంచి మరో తీరు గా మారిందని అన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నారు చంద్రమండలమే కాదు సూరిడు దగ్గర కూడా వెళ్లేంత బలం గా తయారయ్యామని ప్రధానమంత్రి మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన ఆదేశించడం మూలంగా ప్రతి గ్రామానికి, గల్లీకి, ఇంటికి, మనిషికి, ఒంటికి ఇలా పూర్తిగా అమలు జరిగేలాగ చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్న ఏర్పాటు చేసిన వేరే దేశాలు రాకెట్ ప్రయోగాలు చేస్తే మనం ఏకంగా సూర్యుని దగ్గరికి వెళ్లే పద్ధతి అందరికి వెళ్లాలని ఆలోచన చేసిన మోడీ ఆలోచన చాలా గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి మాట్లాడుతూ ఆడవారికి ప్రెగ్నెన్సీ అయినా తరువాత వెయ్యి రోజులు ముఖ్యమైనవి ఈ సందర్భంలో వారికి ఏమి కాకుండా చూసుకుంటున్నామని అన్నారు.ఏపీఎం సునీత మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కొరకు పది లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ వ్యవసాయ ఉత్పత్తుల కంపెనీ నుంచి వచ్చిన నిహారిక మాట్లాడుతూ అధిక యూరీయ వాడద్దు అన్నారు. సీ భూసార పరీక్షలు చేపించుకోండి.డాక్టర్ భారతి మాట్లాడుతూ టీబీ రహిత భారత్ నిర్మించాలని అన్నారు.30 సంవత్సరాలు దాటిన వారు షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ మలావత్ కళా గోపాల్ ఉపసర్పంచ్ రవీందర్, ఎంపిఓ రాజేష్, అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి, ఐకెపి ఎబిఎన్ సునీత డాక్టర్ భారతి, నిహారిక గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# హొన్నజి పేట్ లో వికసిత భారత్ సంకల్పయాత్ర




**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నజి పేట్ లో వికసిత భారత్ సంకల్పయాత్ర సర్పంచ్ భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో లక్ష్మణ్ పాల్గొని సభను నిర్వహించారు . రత్న గ్యాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ అసలే గ్యాస్ కనెక్షన్ లేని వారు ఉంటే వారికి ఉచితంగా ప్రధానమంత్రి గ్యాస్ సిలిండర్ పంపించారు అది నేను ఇస్తాను ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు తీసుకుని రండి అని అన్నారు.డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ రోగాలు లేని ప్రజల్ని చూడాలని ప్రతి ఒక్కరికి ఆబాకార్డు ఇచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇలా చెప్పుకుంటూ పోతే అందరికీ ఏదో ఒక రకంగా సహాయం అందుతుంది అని ఆయన అన్నారు.ప్రజలు అడిగన ప్రశ్నలకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమాధానమిస్తూ పైసలు రాలేవన్న దానికి మాకు కూడా పైనుంచి మూడు నెలలుగా రావాల్సి ఉంది వస్తే అందరికీ వస్తాయి అని అన్నారు. డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజల వద్దకు వెళ్లాలని ఆలోచన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అన్ని ప్రజల వద్దకు వెళ్లాలని ఆలోచన మేరకు ఈ సభలు ఏర్పాటు చేశారు లబ్ధి పొందడం మాత్రం ఈ సభకు రానివారు కూడా లబ్ధి పొందాలని పక్క వారికి చెప్పండి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భగవంతు రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, ఎంపీడీవో లక్ష్మణ్,డాక్టర్ అరవింద్ ,అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి, నిహారిక, నడికుడ గంగారెడ్డి, వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



**మంథని (ప్రశ్న న్యూస్)** కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మన నాయకులను మనమే ఎన్నుకొని దేశ అభివృద్ధిలో మన వంతు కృషి చేయాలి అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ప్రశాంత్ వర్మ తదుపరి సినిమా అధీర





ప్రశాంత్ వర్మ.. ఇప్పుడిది పేరు కాదు ఒక బ్రాండ్. తీసింది నాలుగు సినిమాలు మాత్రమే. కానీ, ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యకమైన గుర్తింపును తెచ్చుకున్నాడు ఈ దర్శకుడు. ఇటీవల ఈ దర్శకుడి నుండి వచ్చిన మూవీ హనుమాన్. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుని బ్యాక్డ్రాప్ లో వచ్చిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 13 రోజుల్లోనే ఏకంగా రూ.230 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పటికే సూపర్ కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతోంది. దీంతో ప్రశాంత్ వర్మ నుండి వస్తున్న తదుపరి సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు.. హనుమాన్ తరువాత ప్రశాంత్ ఎలాంటి సినిమా చేస్తున్నాడు? మళ్ళీ సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే వస్తున్నాడా? అలా అయితే ఈసారి వస్తున్న సూపర్ హీరో ఎవరు? ఆ సినిమాలో హీరోగా ఎవరు చేస్తున్నారు? అంటూ తెగ సర్చింగ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు.. ప్రశాంత్ వర్మ తరువాత సినిమాను కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే తీయబోతున్నారట. ఆల్రెడీ ఈ సినిమాకు సంబందించిన అధికారిక ప్రకటన చాలా రోజుల కృతమే వచ్చింది. ఇంట్రో వీడియో కూడా రిలీజ్ అయ్యింది. ఆ సినిమానే అధీర. ఈ సినిమాతో ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కొడుకు కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతున్నారు. అధీర సినిమా కోసం లైట్‌ను సూపర్ హీరో పవర్ గా తీసుకోనున్నారు ప్రశాంత్ వర్మ. తనకున్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఎం చేశాడు అనేది అధీర కథ. ఈ సినిమాకు సంబందించిన ఇప్పటికే షూటింగ్ మెదలైందని ప్రశాంత్ చెప్పారు. ఇక అధీర కి సంబంధించిన ఇంట్రో వీడియో చేశాక..ఈ సినిమా కూడా హనుమాన్ రేంజ్ లో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా 2024 ఇయర్ ఎండింగ్ లో వచ్చే అవకాశం ఉంది. మరి మాములు బ్జడెట్ తోనే హనుమాన్ లాంటి గొప్ప సినిమా తీసిన ప్రశాంత్.. ఇప్పుడు ఏ రేంజ్ సినిమా తీస్తాడో అని ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# మరో తెలంగాణ నేపథ్య సినిమా కథ

## నానితో బలగం వేణు సినిమా

బలగం సినిమాతో అనూహ్య విజయాన్ని అందుకున్న జబర్దస్త్ వేణు ఇండస్ట్రీ మొత్తాన్ని ఒక్కసారిగా తనవైపుకు తిప్పుకున్నాడు. దాంతో జబర్దస్త్ వేణు కాస్త బలగం వేణుగా మారిపోయాడు. వేణు తన తరువాతి సినిమా కోసం నేచురల్ స్టార్ నానిని సెలెక్ట్ చేసుకున్నాడని టాక్. ఈ కాంబోని టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు సెట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కు సంబందించిన కథ చర్చలు పూర్తవగా.. నేరేషన్ కూడా కంప్లీట్ అయినట్లు సమాచారం. వేణు తన కెరీర్ ఫస్ట్ ఫిల్మ్ తోనే సినీ ఇండస్ట్రీని తనవైపు తిప్పుకున్నాడు. ప్రేక్షకులకు తన సహజ నటనతో దగ్గరైన నానితో..ఎలాంటి కథతో వస్తున్నాడనే ఉత్కంఠ కలుగుతోంది. ఇప్పుడు ఈ న్యాచరల్ కాంబో నుంచి ఆసక్తికర లీక్ బయటికి వచ్చింది. అదేంటంటే, ఈ సినిమా తెలంగాణ పల్లెటూరిలో జరిగే ఓ పీరియాడికల్ లవ్ స్టోరీ అని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.నాని కెరీర్‌లో ఇదివరకే శ్యామ్ సింగరాయ్‌తో పీరియాడిక్ కాన్సెప్ట్ టచ్ చేశాడు. ఇప్పుడు మళ్లీ నానితో కొత్తగా తెలంగాణ లవ్ స్టోరీతో..బలగం వేణు తనదైన పాత కాలానికి..ప్రేమలు హత్తుకునే సామ్రాజ్యానికి తీసుకెళ్తున్నాడు. త్వరలో ఈ సినిమా నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇటీవలే నాని హాయ్ నాన్న సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫాదర్ అండ్ డాటర్ ఎమోషనల్ కాన్సెప్ట్ తో వచ్చిన ఈ సినిమా డీసెంట్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో సరిపోదా శనివారం మూవీలో నటిస్తున్నాడు.








# విశాల్ రత్నం మూవీ విడుదలకు సిద్ధం

తమిళ హీరో విశాల్‌కు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. ఆయన సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఇష్టపడతారు. కారణం ఆయన తెలుగు నటుడే కావడం. కాకపోతే.. తమిళ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. అందుకే విశాల్ సినిమా కోసం తెలుగు ఆడియన్స్ కూడా ఎదురుచూస్తూ ఉంటారు. ఆయన హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ రత్నం. మాస్ అండ్ యాక్షన్ చిత్రాల దర్శకుడు హరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ మాస్ కంటెంట్ వస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. రత్నం సినిమా ఏప్రిల్ 26న థియేటర్స్ లోకి రానున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. దీంతో విశాల్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. సమ్మర్ లో విశాల్ మాస్ సంభవం చూడబోతున్నారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమాకు సంబందించిన ప్రమోషన్ పనులు కూడా త్వరలోనే మొదలుకానున్నాయి. వాటిలో భాగంగా.. ముందుగా రత్నం టీజర్ రిలీజ్ చేసి, ఆతరువాత వరుసగా సాంగ్స్ రిలీజ్ చేసి సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక విశాల్ నుండి వచ్చిన గత చిత్ర మార్క్ ఆంటోనీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. దీంతో రత్నం సినిమాపై అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అలాగే సినిమా కూడా ఉంటుందని, ఖచ్చితంగా విశాల్ కెరీర్ లో మరో బ్లాక్ బస్టర్ కన్ఫర్మ్ అంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. మరి నిజంగా ఈ సినిమా విశాల్ కు మరో హిట్టు అందిస్తుందా అనేది తెలియాలంటే మరో రెండు నెలల ఆగాల్సిందే.




# దేవర సినిమాపై పెరుగుతున్న అంచనాలు

## - జాన్వీకి తెలుగులో తొలి సినిమా




జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'జనతా గ్యారేజ్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ÷ూజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరికొత్త గెటప్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్ లో కనిపించబోతున్నారట. మాస్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, తారక్ రోల్ కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతు న్నట్లు తెలుస్తోంది. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్ గా నిలవబోతున్నట్లు సమాచారం. అటు త్వరలోనే ఈ మూవీకి సంబంధించి స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ కాబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇటు 'దేవర' సినిమా వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల అవుతుందని అందరూ భావిచారు. కానీ, తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇంకా కంప్లీట్ కాలేదు. రీసెంట్ గా ఈ సినిమాలో విలన్ రోల్ పోషిస్తున్న సైఫ్ అలీ ఖాన్ గాయపడ్డారు. ఆయన పార్ట్ షూటింగ్ పెండింగ్ లోనే ఉంది. అటు ఈ సినిమాకు పాటలు, నేపథ్య సంగీతాన్ని అందించేందుకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవి చందర్ చాలా టైమ్ తీసుకుంటున్నారట. అటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ లోనే జరిగే అవకాశం ఉంది. మొత్తంగా పలు కారణాలతో ఈ సినిమా సమ్మర్ బరి నుంచి తప్పుకోబోతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా గురించి జాన్వీ రీసెంట్ గా కీలక విషయాలు వెల్లడించింది. 'నేను ఇప్పటి వరకు నటించిన సినిమాలు ఒక ఎత్తు, 'దేవర' సినిమా మరోఎత్తు. ఇప్పటి వరకు నేను నటించిన సినిమాలు ఓ వర్క్ షాప్ లా పనికి వచ్చాయి. ఈ సినిమాతో నాలోని నటిని పూర్తి స్థాయిలో చూడబోతున్నారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాం. ఈ సినిమా అనుభవాలను బేస్ చేసుకుని నా సినీ కెరీర్ ను నిర్మించుకునే ప్రయత్నం చేస్తాను' అని చెప్పింది. భారతదేశంలోని తీర ప్రాంతాల కథ నేపథ్యంలో రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మొదటి పార్ట్‌ను ఏప్రిల్ 5న విడుదల చేయాలనుకున్నారు. అయితే విజువల్ ఎఫెక్ట్స్ పనులు, విలన పాత్రధారి సైఫ్ అలీఖాన్ గాయపడటం తదితర కారణాలతో సినిమాని వాయిదా వేయాలనే నిర్ణయానికి చిత్రబృందం వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్‌లో తారక్ కనిపించబోతున్నారని తెలుస్తోంది.

అంతేకాదు ఎన్టీఆర్ రోల్‌కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతున్నటు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆ లుక్‌కు సంబంధించిన గ్లింప్స్ వదలబోతున్నారట. ఈ విషయం విన్న తారక్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. కల్యాణ్‌రామ్ సమర్పకులు.


# శేఖర్ కమ్ములల సినిమాలో నాగార్జున

## - చంచల్‌గూడలో షూటింగ్ ప్రారంభం



అక్కినేని నాగార్జున నటించిన 'నా సామి రంగ' సినిమా సంక్రాంతికి విడుదలైంది. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని ఈ సినిమాకి దర్శకుడు, ఇది అతనికి మొదటి సినిమా. ఇందులో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ లు కూడా ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఘన విజయం సాధించటంతో, ఈ చిత్ర దర్శకుడి విజయ్ బిన్నిని కొరియోగ్రాఫర్స్, డాన్సర్స్ సంఘం సన్మానం చేసింది. నాగార్జున ఈ సినిమా విజయం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తన తదుపరి సినిమా షూటింగ్ కూడా మొదలెట్టేసానని చెపుతున్నారు.శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో ఒక సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ అప్పుడే మొదలైంది, నాగార్జున మీద కొన్ని ప్రధాన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా కోసమని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను హైదరాబాదు చంచల్ గూడా జైలులో చిత్రీకరిస్తున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా షూటింగ్ రెండు రోజుల నుండి చంచల్ గూడా జైలులో అవుతోందని, ఇంకా ఒకటి రెండు రోజులు అక్కడే జరుగుతుందని కూడా తెలుస్తోంది.ఈ సినిమాలో నాగార్జున ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు, అది సినిమాలో చాలా హైలైట్ గా ఉంటుందని కూడా చెపుతున్నారు. నాగార్జున, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటించడం ఇదే మొదటిసారి. శేఖర్ కమ్ముల ఇంతకు ముందు తీసిన 'లైఫ్ ఐస్ బ్యూటిఫుల్' అనే సినిమాలో నాగార్జున భార్య, అమల అక్కినేని నటించారు. అప్పుడే నాగార్జున తనతో ఎప్పుడు సినిమా చేస్తున్నావు అని శేఖర్ కమ్ముల ని సరదాగా అడిగారు. అది ఇప్పుడు ఇలా కార్యరూపం దాల్చింది. శేఖర్ కమ్ముల, ధనుష్, నాగార్జున కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాకి ఏషియన్ సునీల్, పుష్కర్ రామ్ మోహన్ రావు నిర్మాతలు.

# శరవేగంగా బాలయ్య సినిమా చిత్రీకరణ



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న బాలయ్య..తన తరువాత సినిమా పవర్ ఫుల్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ ఎన్‌బికె 109 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్నారు. వాల్తేరు వీరయ్యతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. మొదటిసారి బాబీ బాలయ్య ఊరమాస్ కాంబోలో సినిమా రాబోతుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో 'యానిమల్'తో మెప్పించిన బాబీడియోల్ ఇందులో విలన్‌గా నటిస్తున్నాడు. ఇటీవలే తను ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. బాలకృష్ణ, బాబీడియోల్ మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ పోటాపోటీగా ఉండబోతున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ప్రచారం లేకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్న మేకర్స్..రిలీజ్ డేట్ విషయంలోనూ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారట. ఈ సినిమా మొదలు పె÷-టటె ముందు దసరాకి రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఈ సినిమా మే లేదా జూన్ నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమా షూటింగ్ వీలైనంత త్వరగా పూర్తిచేసి జూన్ లో రిలీజ్ చేసేందుకు షూటింగ్ శరవేగంగా జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం రిలీజ్ విషయంపై..త్వరలో మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

# మండలిలోకి తెలంగాణ ఉద్యమ రాముడు

**- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను ఖరారు చేసిన తమిళిసై**
**- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, పాత్రికేయుడు మీర్ అమీర్ అలీఖాన్**
**- కేబినెట్ ప్రతిపాదనలకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర శాసనమండలికి గవర్నర్ కోటాలో టీజేఎస్ అధినేత, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమనేత, ప్రొఫెసర్ కోదండరామ్ ఎంపికయ్యారు. మరోవైపు సియసిత్ పత్రిక మాజీ ఎడిటర్ తనయుడు మీర్ అమీర్ అలీఖాన్ సైతం ఎంపికయ్యారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదం తెలిపారు.

### పెద్దల సభకు ఉద్యమ నేత..

తెలంగాణలో ఇద్దరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయగా గవర్నర్ ఆమోదముద్ర వేసేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోదండరాంకు ఎమ్మెల్సీ పదవినిచ్చి మంత్రిమండలిలోకి తీసుకుంటామని కాంగ్రెస్ మాట ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే కోదండరామ్'ను పెద్దలకు సభకు పంపించేందుకు లైన్ క్లియర్ అయ్యింది.

### గులాబీ సర్కారు హయాంలో అలా..

2023 జూలై 31న అప్పటి బీఆర్ఎస్ సర్కారు హయాంలో దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా సిఫారసు చేయగా, గవర్నర్ తిరస్కరించారు. నిబంధనల ప్రకారం ఈ ఇద్దరు పేర్లను ఆమోదించలేమని గవర్నర్ అప్పటి ప్రభుత్వానికి తేల్చిచెప్పారు. ఫలితంగా దాసోజు, కుర్రా హైకోర్టులో సవాల్ చేశారు.
ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగ్గా, బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సర్కారును ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.

### కాంగ్రెస్'కు వెన్నుదన్నుగా ప్రొఫెసర్..

ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి అధినేత కోదండరామ్ మద్దతు తెలిపారు. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, కోదండరామ్'కు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది. అంతేకాకుండా కేబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం జోరుగా కొనసాగుతోంది.

### తెలంగాణ ఉద్యమ'రాముడు'..

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమ సమయంలో నాటి టీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావుతో కలిసి ఉద్యమ సహచరుడిగా, ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీకి కోదండరామ్ నేతృత్వం వహించారు. అనంతరం తెరాస విధానాలతో విభేదించారు. దీంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

### కేసీఆర్, తెరాస ఓటమే లక్ష్యంగా..

2018 ఏప్రిల్'లో తెలంగాణ జనసమితి (టీజేఎస్) ప్రాంతీయ పార్టీని స్థాపించిన కోదండరామ్, కేసీఆర్, టీఆర్ఎస్ ఓటమి లక్ష్యంగా 2018 డిసెంబర్'లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐలతో పొత్తు పెట్టుకుని పోటీ చేశారు. కానీ ఆశించిన ఫలితం దక్కలేదు.

### అనుకున్నది చేసేశారు..

2023 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరామ్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించి ఆ పార్టీ గెలుపులో వ్యూహాత్మకంగా కీలక పాత్ర పోషించారు. ఈ మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్ సేవలను తమ ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్సీతో గౌరవిస్తామని, ఆయన పరిజ్ఞానాన్ని తెలంగాణ అభివృద్ధికి వినియోగిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన కూడా చేశారు. త్వరలోనే జరగనున్న కేబినెట్ విస్తరణలో భాగంగా కోదండరామ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది.

## త్వరలోనే బిజెపి అభ్యర్థుల ఎంపిక

**- 28న తెలంగాణకు అమిత్ షా - బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి వెల్లడి**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని, వచ్చే వారంలోనే బీజేపీ అభ్యర్థుల ప్రకటన ఉండే అవకాశం ఉందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. 28న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. హైదరాబాద్ పార్లమెంట్‌పై బీజెపి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లీస్ పార్టీని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నాయంటూ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను దోపిడీ దొంగల పార్టీలుగా అభివర్ణించిన కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దోషులకు శిక్ష పడుతుందనే విశ్వాసం ప్రజలకు లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ బయటకు తీస్తుందని ఆశిస్తే అది భంగపడ్డట్లే అవుతుందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ అగ్గిలాంటి పార్టీ. బీజేపీపై మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని సూచిస్తున్నా. బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనని, కాంగ్రెస్ బీజేపీ ఒక్కటేనని మాట్లాడే వాళ్లను చెప్పుతో కొట్టే రోజులు వస్తాయి. తాము ఏ పార్టీతో కలవాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ పార్లమెంట్‌లో పోటీ చేయడం కోసం కాదు.. అసదుద్దీన్‌ను ఓడించడం కోసమే పనిచేయాలి. హైదరాబాద్‌లో ఉన్న ముస్లిం సోదరులు మజ్లీస్ పార్టీని ఓడించాలని చూస్తున్నారు. మజ్లీస్ పార్టీని వ్యతిరేకించే ప్రతిఒక్కరూ బీజేపీ వైపు రావాలి. లక్షమంది అసదుద్దీన్‌లు వచ్చినా... మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న సీతక్క

**- దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ**

**వేములవాడ (ప్రశ్న న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కఅన్నారు. గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహానికి చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు బహూకరించి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చిన తెలంగాణలోని రాజన్న ఆలయం, సమ్మక్క ? సారక్క జాతర, ఇతర ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలు ఇప్పటికిప్పుడు నిర్వహించే పరిస్థితి లేదని ఆమె తెలిపారు. దానికి సంబంధించి ఎట్లా చేయాలో అనేది ఇవాళ, రేపు నిర్ణయిస్తామన్నారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలనిరాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# ధరణి దారుణాలకు పరిష్కారం ఎప్పుడు.?

## రైతుల సమస్యలు తీరేది ఎన్నడు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ధరణిలో పొరపాట్లను సరిదిద్దే అవకాశం కేవలం కలెక్టర్లకు మాత్రమే ఇచ్చారు. దీంతో చాలా ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కలెక్టర్ల ఎప్పుడు బిజీ బిజీ మరి రైతుల సమస్యలు తీరేది ఎప్పుడు. రైతులు కలెక్టర్ల కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారు తప్ప సమస్య మాత్రం తీరడం లేదు. ఇదే ధరణి ని అడ్డుపెట్టుకొని ఎమ్మార్వోలు కోట్లలో అక్రమ దందాలు చేస్తున్నారు దీనిపై ప్రభుత్వం దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ భూముల అక్రమాలు నివారించేందుకు గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చింది. సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్తగా అనేక సమస్యలు వచ్చిపడ్డాయి. దీంతో మూడేళ్లుగా రైతులు రెవెన్యూ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. లక్షల్లో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిలో కొన్ని పరిష్కరించినా, చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. ఈమేరకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తొలి సమావేశం బుధవారం జరిగింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

### అధికారాల బదిలీ..

ధరణిలో పొరపాట్లను సరిదిద్దే అవకాశం కేవలం కలెక్టర్లకు మాత్రమే ఇచ్చారు. దీంతో చాలా ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కలెక్టర్ల బిసీ, పని ఒత్తిడి కారణంగా పరిష్కారం కావడం లేదు. ఈ నేపథ్యంలో కలెక్టర్లకు ఉన్న కొన్ని అధికారాలను కిందిస్థాయి అధికారులకు బదిలీ చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. అదనపు కలెక్టర్లు(రెవెన్యూ), ఆర్డీవోలు, తహసీల్దార్లకు కొన్ని అధికారాలు విభజించడం ద్వారా కలెక్టర్లపై ఒత్తిడి తగ్గుతుందని, సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని కమిటీ భావించింది.

### 10 గంటల సుదీర్ఘ చర్చ..

హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన ధరణి కమిటీ సమావేశానికి నిజామాబాద్, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ధరణిలో చేయాల్సిన మార్పులపై దాదాపు పది గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా కలెక్టర్‌కు మాత్రమే సవరణ అధికారం ఉండడంపై ఎక్కువగా చర్చించారు. అదే అసలు సమస్యకు కారణమని గుర్తించారు. అధికారాల బదిలీతో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు సూచించారు.

### భూభారతిపై చర్చ..

ఈ సమావేశంలో కొత్తగా తెచ్చే భూభారితపై కూడా చర్చించారు. పైలెట్ ప్రాజెక్టుపైనా ధరణి కమిటీ చర్చించింది. ఈ ప్రాజెక్టు సగంలోనే ఆగిపోగా, అప్పటికే వివిధ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్లు తెలిసింది.
ధరణిలో అధికారాల బదిలీ చేయడమా, లేక భూభారతిని తీసుకురావడమా అనే విషయాలపై కమిటీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నిర్ణయాలను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత తుది నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది.

## తెలంగాణలో పోలీస్ రాజ్యం

**- జీవన రెడ్డి ప్రోద్భలంతో కేసులు**
**- మీడియా సమావేశంలో కవిత విమర్శలు**



**జగిత్యాల (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. జగిత్యాల సబ్‌జైలులో హబ్సిపూర్ సర్పంచ రాజేశ్వర్ రెడ్డిని ఎంఎల్‌సి కవిత పరామర్శించారు. మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో మహిళలు, విద్యార్థులు, రైతులకు రక్షణ కరువైందని విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి క్షకపూరిత చర్యలు పాల్పడితే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కవిత హెచ్చరించారు. ప్రజల కోసం జీవన్ రెడ్డి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కానీ ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని, చట్ట పరంగా ఎదుర్కొంటామని సవాల్ విసిరారు. గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ప్రశంసించారు. తమ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నా మని తెలిపారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆడపిల్ల జట్టును మహిళ పోలీసులు లాగిన సంఘటనను కవిత ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఖాకీల రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్, ఖాకీలపై పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చి హామీలు ప్రజలకు చేరే వరకు పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తుందని ఎమ్మెల్సీ కవితఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అన్యాయంగా అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. గురువారం కవిత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగారు.అభివృద్ధిని పక్కనపెట్టి, సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందిం చారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ సర్పంచ్‌పై అక్రమ కేసులు ముమ్మాటికీ కక్ష్యపూరిత చర్యే అన్నారు. జీవన్ రెడ్డి 30 ఏళ్ల అధికారంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఎమ్మెల్యే సంజయ్ పదేళ్లలో చేసి చూపించారన్నారు. జరిగిన అభివృద్ధిని ఓర్వలేక అధికారం మారడంతో అక్రమ కేసులు మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలను రాజకీయంగా, చట్టపరంగా ఎదుర్కొంటా మని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరగబడతారన్నారు. అమలు కానీ వాగ్దానాలు ఇచ్చారు. వాటిని ముందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కక్ష పూరిత చర్యలను ప్రజలు తిప్పి కొడతారన్నారు. యూనివార్సిటీ భూముల విషయంలో విద్యార్థిని జుట్టు పట్టుకొని లాక్కెళ్తున్న పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ తెలంగాణలో లేదని పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.

## తెలంగాణ ప్రగతే మా విజన్

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్):** తెలంగాణ ప్రగతే మా విజన్ అని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హోటల్ ఐటిసి కాకతీయలో సిఐఐ తెలంగాణ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సదస్సును మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు. గత ప్రభుత్వం చేపట్టని ప్రగతి పనులను ముందుకుతీసుకెళ్తామని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా స్థిరాస్తి రంగం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. దావోస్ పర్యటనలో మౌలిక వసతులపై కూడా చర్చించామని, సుస్థిరమైన విధానంలో స్థిరాస్తి రంగం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. విధానపరమైన నిర్ణయాల్లో పారిశ్రామికవేత్తల సహకారం అవసరమని శ్రీధర్ బాబు తెలియజేశారు. అలాగే గత ప్రభుత్వం చేపట్టిన ప్రగతి పనులను కాంగ్రెస్ సర్కార్ నిలిపివేయదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రగతే తమ విజన్ అని చెప్పారు. అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి రాష్ట్రం హైదరాబాద్ వైపు చూస్తున్నదని వెల్లడించారు. సుస్థిరమైన విధానంలో స్థిరాస్తి రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. విధానపరమైన నిర్ణయాల్లో పారిశ్రామికవేత్తల సహకారం అవసరం. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. దావోస్ పర్యటనలో మౌలిక వసతులపై కూడా చర్చించామని వెల్లడించారు. చేసే పనిలో డిజైన్, నాణ్యత, స్థిరత్వం విషయంలో పారిశ్రామిక వేత్తలు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇదే మన పారిశ్రామిక విధానంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. మీ వినూత్న ఆలోచనలే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588